# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LGTV

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,217 | పేజీలు -12 | శుక్రవారం -05 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,




## జూన్ 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

- కోటి మందితో యోగాంధ్ర-2026: సీఎం చంద్రబాబు ప్రకటన
- 'యోగా ఫర్ హెల్త్ ఏజింగ్' థీమ్‌తో యోగాంధ్ర-2026 కార్యక్రమం
- పర్యాటక కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక యోగా ప్రదర్శనలు
- యోగాంధ్ర కోసం రూ.10 కోట్ల బడ్జెట్, ప్రత్యేక పోర్టల్ ప్రారంభం
- జూన్ నెలను 'యోగా నెల'గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

## మక్తల్‌లో ఎత్తిపోతల పథకం పనులు

# పరిశీలించిన సీఎం రేవంత్

### అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు

గురువారం మక్తల్ నుంచి ప్రారంభమైన సీఎం పర్యటన.. శుక్రవారం జడ్చర్లలో భారీ బహిరంగ సభతో ముగియనుంది.



మక్తల్: పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతమే లక్ష్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం కాట్రేవులపల్లి పరిధిలో కొనసాగుతున్న మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను సీఎం, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులతో వివిధ అంశాలపై సీఎం చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం రేవంత్, మంత్రులు తిలకించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గురు, శుక్రవారాల్లో సీఎం రేవంత్ పర్యటన కొనసాగనుంది. పాలమూరు-రంగారెడ్డి, మక్తల్-నారాయణపేట- కొడంగల్, కల్వకుర్తి ఎత్తిపోతల, జూరాల, నెట్టెంపాడు తదితర ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, పంపుహౌస్‌లు, కాలువలు, డెలివరీ సిస్టర్న్‌ల పనులను పరిశీలించడంతోపాటు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. ఇదివరకున్న ప్రాజెక్టులు, ప్రస్తుతం నడుస్తున్నవి, భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి కూలంకషంగా తెలుసుకోనున్నారు. గురువారం మక్తల్ నుంచి ప్రారంభమైన సీఎం పర్యటన.. శుక్రవారం జడ్చర్లలో భారీ బహిరంగ సభతో ముగియనుంది.



## హిజ్బుల్లా వెనక్కి తగ్గితేనే శాంతి.. వాషింగ్టన్

### చర్చల్లో ఇజ్రాయెల్-లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం!

దక్షిణ లితానీ సెక్టార్ నుంచి హిజ్బుల్లా పూర్తిగా తప్పుకోవాలని షరతు



అమెరికా మధ్యవర్తిత్వంతో వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్, లెబనాన్ సంయుక్త ప్రకటన

గత నెలలో ఒప్పందం విఫలమైనా, తాజా చర్చల్లో లభించిన పురోగతి



## తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే భావన ఉంటుంది...

### కానీ ఆంధ్రా ప్రజల్లో 'ఆంధ్రా' అనే భావన లోపించింది: పవన్

- తెలంగాణ ప్రజలను చూస్తే ముచ్చటగా ఉంటుందన్న పవన్ కళ్యాణ్
- తెలంగాణ అనే బలమైన భావన వారిలో ఉందని ప్రశంస
- ఆంధ్రాలో మాత్రం ఐక్యత లేదని, ఉప ప్రాంతీయతలే ఉన్నాయని ఆవేదన

## రాష్ట్రంలో భూములవిలువల సవరణకు


# ముహూర్తం ఖరారు

### నేటి నుంచి అమల్లోకి..అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం..

- పాత విలువలునేడు ఒక్కరోజే వర్తింపు
- వ్యవసాయ భూమి కనిష్ఠ ధర రూ.2.75 లక్షలు.. గరిష్ఠ ధర 30 కోట్లు
- 'క్యూర్' లో చదరపు గజం కనిష్ఠంగా రూ.3 వేలు, చదరపు అడుగు రూ.2 వేలు
- మున్సిపాలిటీల్లో చదరపు గజంకనిష్ఠంగా రూ.1,500,చదరపు అడుగు రూ.1,000
- ప్రజలకు ఇబ్బంది లేకుండా వాస్తవ మార్కెట్ ధరల ఆధారంగా విలువలు నిర్ధారించాం



హైదరాబాద్: ఎట్టకేలకు రాష్ట్రంలోని భూముల విలువల సవరణకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 5వ తేదీ నుంచి సవరించిన రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వస్తాయ ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కాగా, ఈ విలువల సవరణ కనిష్టంగా 15 శాతం, గరిష్టంగా 100 శాతం ఉంటుందని తెలుస్తోంది. బహిరంగ మార్కెట్‌లో భూములు, ఆస్తులకున్న విలువల ఆధారంగా ప్రస్తుత బేసిక్ రిజిస్టర్ విలువలను సరిచూసుకొని కొత్త విలువలను ప్రతిపాదించారు. వ్యవసాయ భూమి కనీస ధర రూ.2.75 లక్షలు, గరిష్ట ధర రూ.30 కోట్లుగా నిర్ణయించినట్టు సమాచారం. మిగతా 2 లో




## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంపై నిర్ణయం వాయిదా

- 2 జాతీయ రహదారులకు కేంద్రం పచ్చజెండా..
- 4 వరుసలుగా ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, జగిత్యాల-కరీంనగర్ రోడ్లు
- ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం

సెక్షన్ల వారీగా చేపట్టే పనుల వివరాలు ఇలా...

| జాతీయ రహదారి | ఆర్మూర్-జగిత్యాల సెక్షన్(ఎన్‌హెచ్-63) | జగిత్యాల-మంచిర్యాల సెక్షన్(ఎన్‌హెచ్-63) | జగిత్యాల-కరీంనగర్ సెక్షన్(ఎన్‌హెచ్-563) |
|---|---|---|---|
| కిలోమీటర్లు | 63 | 68 | 59 |
| బ్రౌన్‌ఫీల్డ్ రహదారి(కి.మీ) | 18 | 2 | 24 |
| గ్రీన్‌ఫీల్డ్ రహదారి(కి.మీ) | 45 | 66 | 35 |
| సివిల్ పనుల విలువ(రూ.కోట్లలో) | 1,266.58 | 1,477.17 | 1,455.01 |
| భూ సేకరణ(రూ.కోట్లలో) | 504.26 | 436.93 | 394.53 |
| మొత్తం ప్రాజెక్టు విలువ(రూ.కోట్లలో) | 2,471.76 | 2,730.72 | 2,394.68 |
| 2024-25లో ట్రాఫిక్ (రోజుకు సగటున ప్రయాణించే వాహనాల సంఖ్య) | 14,949 | 12,084 | 20,446 |



## భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మార్కెట్ విలువ సవరణ

- తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు.. జూన్ 5 నుంచి కొత్త రేట్లు!
- పెరగనున్న స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు
- శాస్త్రీయ పద్ధతిలో విలువలు సవరించినట్టు తెలిపిన మంత్రి పొంగులేటి
- వాస్తవ ధరలకు అనుగుణంగా మార్పులు చేసినట్టు వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మిగతా 2 లో

## ఇరాన్‌కు హర్మూజ్ ఎంత ముఖ్యమో, మనకు ఈ జలసంధి అంత ముఖ్యం!



మలక్కా జలసంధిపై పట్టు సాధించేందుకు భారత్ భారీ వ్యూహం

గ్రేట్ నికోబార్ దీవిలో 9 బిలియన్ డాలర్లకు పైగా వ్యయంతో మెగా ప్రాజెక్ట్

చైనా వాణిజ్య చమురు రవాణాకు కీలకమైన మార్గంపై నిఘా

## మాస్కో ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ పై ప్రత్యేక ఆసక్తి

### రష్యా పర్యటనలో లోకేష్...

రష్యా పర్యటనలో మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్‌ను సందర్శించిన లోకేష్

మాస్కో రవాణా వ్యవస్థ పనితీరు అద్భుతమంటూ ప్రశంసలు

భారత్‌లో కూడా ఇటువంటి వ్యవస్థలు రావాలని ఆకాంక్ష

ఏఐ, డిజిటల్ టెక్నాలజీతో ట్రాఫిక్, భద్రత పర్యవేక్షణపై ప్రత్యేక ఆసక్తి

లోకేష్ బృందానికి అక్కడి రవాణా శాఖ ఉన్నతాధికారుల ఘనస్వాగతం




అమరావతి: మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్ పనితీరు అద్భుతంగా ఉందని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మిగతా 2 లో

## వచ్చీరావడంతోనే వరాల జల్లు కురిపించిన డీకే శివకుమార్...

### తొలి ప్రకటన ఇదే!

- కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతల స్వీకరణ
- బెంగళూరు రోడ్ల అభివృద్ధి కోసం రూ. 2000 కోట్ల నిధులు కేటాయింపు
- అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకం
- విద్యార్థులకు ఉచిత బస్ పాసులు, 50 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి హామీ



కర్ణాటక: కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే డీకే శివకుమార్ కీలక నిర్ణయాలతో పాలనలో తనదైన ముద్ర వేశారు. సిద్ధరామయ్య రాజీనామా అనంతరం సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన, మిగతా 2 లో

## తెలంగాణకు మొదటి శత్రువు ఆ పార్టీనే

### రాష్ట్రంలో మోదీ, రేవంత్ జోడీ ప్రభుత్వం

### పవన్ కల్యాణ్ గుర్తుపెట్టుకో..

### తెలంగాణ ఇక్కడి భూమిపుత్రుల జాగీరే

తెలంగాణ ఓజీ.. కేసీఆర్

కాంగ్రెస్ పాలన డిజాస్టర్

జాతీయవాదం ముసుగులో ఆర్థిక ప్రాంతీయవాదం కరెక్టా?



హైదరాబాద్: "తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణ.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలో నడుస్తోంది. పాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. గత ప్రభుత్వంపై నెపం నెడుతున్నారు. ఈ ప్రభుత్వ నినాదమే రైజింగ్.. మిగతా 2 లో

## రాజ్యసభ సీటును కాంగ్రెస్ కు కేటాయించిన సీఎం విజయ్

తమిళనాడులో ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు కేటాయించిన టీవీకే



కూటమి బంధాన్ని బలోపేతం చేసే దిశగా సీఎం విజయ్ నిర్ణయం

అన్నాడీఎంకే నేత షణ్ముగం రాజీనామాతో ఖాళీ అయిన స్థానం

కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రవీణ్ చక్రవర్తి పేరు ప్రముఖంగా ప్రచారం

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



## హిజ్బుల్లా వెనక్కి తగ్గితేనే శాంతి.. వాషింగ్టన్ చర్చల్లో ఇజ్రాయెల్-లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం!

ఢిల్లీ: ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో నెలల తరబడి సాగుతున్న భీకర సైనిక ఘర్షణలకు ముగింపు పలికేందుకు ఒక కీలకమైన షరతు తెరపైకి వచ్చింది. ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా మిలిటెంట్లు దక్షిణ లితానీ సెక్టార్ నుంచి తమ బలగాలను పూర్తిగా ఉపసంహరించుకోవడంతో పాటు, కాల్పులను పూర్తిగా నిలిపివేస్తేనే శాంతి ఒప్పందం అమలులోకి వస్తుందని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. ఈ మేరకు అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఇజ్రాయెల్, లెబనాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో అధికారికంగా వెల్లడించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఈ పరిణామం ఒక అతిపెద్ద దౌత్యపరమైన విజయంగా భావిస్తున్నారు. నిజానికి గత నెలలోనే ఇరుపక్షాల మధ్య ఒకసారి కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరస్పర దాడులు మాత్రం ఆగలేదు. ముఖ్యంగా ఇరాన్ ప్రమేయంతో ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో.. గతేడాది మార్చి నెలలో ఇజ్రాయెల్ సైన్యం లెబనాన్‌లోకి చొరబడి హిజ్బుల్లా లక్ష్యంగా పెద్ద ఎత్తున సైనిక చర్య ప్రారంభించడంతో యుద్ధ వాతావరణం ముదిరింది. అయితే, అమెరికా-ఇజ్రాయెల్‌లు జరిపే ఏ శాంతి చర్చలకైనా, ఒప్పందాలకైనా లెబనాన్‌లో కూడా కాల్పుల విరమణ ఉండాలనేది ఇరాన్ మొదటి నుంచి పెడుతున్న ప్రధాన డిమాండ్. తాజా పురోగతితో ఇరాన్ కూడా ఈ ఒప్పందానికి మార్గం సుగమం చేసినట్లయింది. ఈ చారిత్రాత్మక ఒప్పందంలో భాగంగా కేవలం కాల్పుల విరమణకే పరిమితం కాకుండా.. ఇరు దేశాల మధ్య నమ్మకాన్ని పెంచేందుకు, దశాబ్దాలుగా నలుగుతున్న సరిహద్దు వివాదాలను పరిష్కరించుకునేందుకు ఇకపై నేరుగా (ణఱతీవషఎ అవస్త్రశీఱఖఱశీఅ) చర్చలు జరపాలని ఇజ్రాయెల్, లెబనాన్ నిర్ణయించుకున్నాయి. రాబోయే రోజుల్లో జరగబోయే ఈ చర్చలు ప్రధానంగా సరిహద్దుల్లో దీర్ఘకాలిక భద్రతా ఏర్పాట్లు, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి యుద్ధ వాతావరణం తలెత్తకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపైనే కేంద్రీకృతం కానున్నాయి.

## ఇరాన్‌కు హర్మూజ్ ఎంత ముఖ్యమో, మనకు ఈ జలసంధి అంత ముఖ్యం!

ఢిల్లీ: ప్రపంచ వాణిజ్యంలో ఇరాన్‌కు హర్మూజ్ జలసంధి ఎంత కీలకమో, హిందూ మహాసముద్రంలో మలక్కా జలసంధి కూడా అంతే వ్యూహాత్మకమైనది. ఇప్పుడు ఆ జలసంధిపై పట్టు సాధించి, ఇండో-పసిఫిక్‌లో చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ ఓ భారీ ప్రణాళికతో ముందుకెళుతోంది. ఇందులో భాగంగా అండమాన్ నికోబార్ దీవుల్లోని గ్రేట్ నికోబార్ దీవిలో సుమారు 9 నుంచి 11 బిలియన్ డాలర్ల భారీ వ్యయంతో మెగా అభివృద్ధి ప్రాజెక్టును వేగవంతం చేసింది. భారత ప్రధాన భూభాగానికి 1,600 కిలోమీటర్ల దూరంలో, మలక్కా జలసంధికి అత్యంత సమీపంలో ఉన్న ఈ దీవిలో అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్, సైనిక-పౌర అవసరాలకు ఉపయోగపడే విమానాశ్రయం, విద్యుత్ కేంద్రం, భారీ టౌన్‌షిప్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ వాణిజ్యంలో మూడింట ఒక వంతు, చైనా ముడి చమురు దిగుమతుల్లో దాదాపు 80 శాతం ఈ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ భారత ఉనికిని బలోపేతం చేయడం ద్వారా సముద్ర వాణిజ్య మార్గాలపై నిఘా పెట్టవచ్చని రక్షణ నిపుణులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యర్థుల కదలికలను సులభంగా పర్యవేక్షించవచ్చని భారత నౌకాదళ మాజీ వైస్ చీఫ్ శేఖర్ సిన్హా వంటి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అల్ జజీరా కథనం ప్రకారం, ఈ ప్రాజెక్టుకు జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) నుంచి పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. దీంతో నిర్మాణం పనులు కూడా మొదలయ్యాయి. అయితే, ఈ భారీ ప్రాజెక్టుపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత అరుదైన షోంపేన్, నికోబరేస్ ఆదివాసీ తెగలు నివసించే ఈ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం వారి ఉనికికే ప్రమాదకరమని మానవ హక్కుల సంఘాలు హెచ్చరిస్తున్నాయి. దాదాపు 10 లక్షల చెట్లను నరికివేయాల్సి రావడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా ఇక్కడ పర్యటించి, సహజ, గిరిజన వారసత్వాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఆందోళనల మధ్యే, జాతీయ భద్రతకు అత్యంత కీలకమంటూ కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్తోంది.

## రాజ్యసభ సీటును కాంగ్రెస్ కు కేటాయించిన సీఎం విజయ్

తమిళనాడు: తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ, తమ కూటమి భాగస్వామి అయిన కాంగ్రెస్‌కు రాజ్యసభ స్థానాన్ని కేటాయించింది. జూన్ 18న జరగనున్న ఉప ఎన్నికకు సంబంధించి ఖాళీగా ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు ఇస్తున్నట్లు టీవీకే అధినేత, ముఖ్యమంత్రి విజయ్ బుధవారం ప్రకటించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అన్నాడీఎంకే నేత సి.వి. షణ్ముగం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ స్థానం ఖాళీ అయింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచినా, సాధారణ మెజారిటీకి కొద్ది దూరంలో ఆగిపోయింది. దీంతో కాంగ్రెస్, వీసీకే వంటి మిత్రపక్షాల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. డీఎంకేతో పొత్తును వీడి టీవీకేకు మద్దతు పలికిన కాంగ్రెస్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకే విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ డేటా అనలిటిక్స్ విభాగానికి ఛైర్మన్‌గా ఉన్న ప్రవీణ్ చక్రవర్తి పేరు బలంగా వినిపిస్తోంది. ఆయన రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం సీఎం విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ కావడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూర్చింది. టీవీకే, దాని మిత్రపక్షాల ఎమ్మెల్యేల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు లాంఛనప్రాయమే కానుంది. అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ కేటాయింపుతో ప్రభుత్వ స్థిరత్వాన్ని కాపాడుకుంటూనే, కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎగువ సభలో ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుంది.

## భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మార్కెట్ విలువ సవరణ

హైదరాబాద్: తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లు మరింత భారం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలను జూన్ 5వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. వాస్తవ మార్కెట్ పరిస్థితులకు, ప్రభుత్వ విలువలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సవరణ కోసం ప్రభుత్వం శాస్త్రీయమైన, పారదర్శకమైన విధానాన్ని అనుసరించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో క్షేత్రస్థాయి అధ్యయనాలు, రిజిస్ట్రేషన్ల డేటా విశ్లేషణ, నిపుణుల కమిటీల సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పారిశ్రామిక వృద్ధి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని డిమాండ్‌ను ఆధారంగా చేసుకుని కొత్త విలువలను నిర్ధారించారు. కొత్త విధానం ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లలోని అన్ని అంతస్తులకు ఒకే రకమైన విలువను వర్తింపజేయనున్నారు. ఇప్పటికే అధిక విలువలు ఉన్నచోట్ల ఎలాంటి పెంపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ సహా కీలక ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస ధరలను నిర్ణయించారు. ఈ సవరణ ఫలితంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఇది ఆస్తి కొనుగోలుదారులపై, పెట్టుబడిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, ప్రజలపై అనవసర భారం పడకుండా హేతుబద్ధంగానే ఈ మార్పులు చేశామని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే భావన ఉంటుంది... కానీ ఆంధ్రా ప్రజల్లో 'ఆంధ్రా' అనే భావన లోపించింది: పవన్

హైదరాబాద్: తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే బలమైన ఐక్యతా భావన ఉందని, దాన్ని చూస్తే తనకు ముచ్చట వేస్తుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి ఉమ్మడి భావన కొరవడిందని, ఇక్కడ ఐక్యతకు బదులుగా ఉప ప్రాంతీయతలు, కులాల ప్రాబల్యం ఎక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన పవన్, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య ఉన్న ప్రాంతీయ అస్తిత్వంపై ఆసక్తికర విశ్లేషణ చేశారు. "తెలంగాణ ప్రజలను చూస్తే ఎందుకు ముచ్చటేస్తుందంటే, వారిలో తెలంగాణ అనే భావన ఉంటుంది. తమిళులకు వారి భాషా, ప్రాంతంపై అభిమానం ఉంటుంది. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో 'ఆంధ్రా' అనే ఉమ్మడి భావన కొరవడింది. ఇక్కడ సబ్-రీజనలిజం, కులతత్వమే ఎక్కువ" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను 'జై ఆంధ్ర' అని నినాదం ఇచ్చింది కూడా అందుకేనని పవన్ స్పష్టం చేశారు. కనీసం 'మేమంతా ఆంధ్ర' అనే ఒక ఉమ్మడి గుర్తింపు రాష్ట్ర శ్రేయస్సు కోసం అవసరమని తాను భావిస్తున్నట్లు తెలిపారు. తన సూచనను ఉన్మాద స్థాయికి తీసుకెళ్లమని కాకుండా, రాష్ట్రం కోసం కనీస ఐక్యతను పెంపొందించుకోవాలనే ఉద్దేశంతోనే ఆ మాట చెప్పానని వివరించారు. ఈ రకమైన ఉప ప్రాంతీయతలతో రాష్ట్రం ఇప్పటికే అన్ని రకాలుగా విడిపోయిందని, ఇకనైనా కలపడానికే ప్రయత్నించాలని ఆయన అన్నారు.

## ఉచిత న్యాయ సహాయం, కోర్టు ఖర్చుల బాధ్యత వైసీపీదే.. డీఎస్సీ అభ్యర్థులకు వైఎస్ జగన్ భరోసా

అమరావతి: డీఎస్సీ పరీక్షల్లో తీవ్ర అన్యాయం జరిగిందంటూ ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు తమ మద్దతు ఉంటుందని వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. బాధితుల పక్షాన నిలిచి వారికి అవసరమైన ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తామని, కోర్టు ఖర్చులన్నింటినీ తమ పార్టీయే భరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. డీఎస్సీ అక్రమాలపై ఇప్పటికే సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని గుర్తుచేసిన ఆయన.. భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ అక్రమాలపై రీ-ఎంక్వైరీ చేయించడంతో పాటు, కేసుల దర్యాప్తు కోసం ప్రత్యేక కమిషన్ కూడా వేయిస్తామని స్పష్టం చేశారు. క్రీడా కోటా ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా లోపించిందని జగన్ తీవ్రంగా విమర్శించారు. ఎలాంటి పరీక్షలు లేకుండా కేవలం సర్టిఫికెట్ల ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రభుత్వం జీవో ఇచ్చిందని, చంద్రబాబు తనకు కావలసిన వారికి లబ్ధి చేకూర్చడానికే ఈ గేట్లు తెరిచారని ఆరోపించారు. అనుకున్న వారికి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి కాగానే, మళ్లీ పాత జీవోను మార్చేసి కొత్త జీవోను తీసుకురావడంలో ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పాలకుల స్వార్థం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుత డీఎస్సీ నిర్వహణలో లీకేజీల దగ్గర నుంచి అనేక అవకతవకలు బయటపడుతున్నాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన అభ్యర్థులకు కూడా ఉద్యోగాలు రాలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాలేదనే నెపంతో ఫస్ట్ ర్యాంకర్లను పక్కన పెట్టారని ప్రభుత్వం చెబుతుంటే.. మరి అదే అభ్యర్థులు న్యాయం కోసం కోర్టులను ఎందుకు ఆశ్రయిస్తున్నారని ప్రశ్నించారు. అభ్యర్థుల ఫిర్యాదులకు ప్రభుత్వం నుంచి సరైన సమాధానాలు కరవయ్యాయని, అధికారుల తీరులో తీవ్ర లెక్కలేనితనం కనిపిస్తోందని జగన్ దుయ్యబట్టారు.

# రాష్ట్రంలో భూములవిలువల సవరణకు ముహూర్తం ఖరారు

ఎక్కడ ఎంత పెంచారనే వివరాలను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ గురువారం అధికారికంగా వెల్లడించనుంది. విశ్వసనీయ సమా చారం ప్రకారం.. క్యూర్ పరిధిలో చదరపు అడుగు కనిష్ట ధర రూ.3 వేలు, చదరపు గజం రూ.2 వేలు, వ్యవసాయ భూమి రూ.15 లక్షలుగా నిర్ధారించినట్టు తెలుస్తోంది. పాత హెచ్ఎండీఏ పరిధిలో చదరపు అడుగు రూ.2 వేలు, చదరపు గజం రూ.1,500, వ్యవసాయ భూమి 10 లక్షలుగా, మున్సిపాలిటీల్లో చదరపు గజం రూ.1,500, చదరపు అడుగు రూ.1,000, వ్యవసాయ భూమి విలువ కనిష్టంగా ఎకరానికి రూ.5 లక్షలుగా నిర్ణయించినట్టు సమాచారం. ఇక, రాష్ట్రమంతా కలిపి కనిష్టంగా వ్యవసాయ భూమి రూ.2.75 లక్షలుగా నిర్ణయించారు. ఇక, గరిష్టంగా రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఖాజాగూడలో ఓ సర్వేనంబరులోని వ్యవసాయ భూమి ఎకరాకు గతంలో రూ. 24 కోట్లు ఉండగా, గరిష్టంగా దానిని రూ.30 కోట్లకు పెంచినట్టు సమాచారం. అయితే ఈ ప్రాంతంలోనే భూమి గరిష్ట విలువ 32 కోట్లు ఉన్నా, దానిని పెంచలేదని సమాచారం. విలువల సవరణపై రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు మాట్లాడుతూ 15--100 శాతం విలువలను పెంచామని, కొన్నిచోట్ల అసలు పెంచలేదని, రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్ చుట్టుపక్కల 100 శాతం పెంచగా, ఎక్కువ ప్రాంతాల్లో 15--75 శాతానికి పెంచుతున్నట్టు వెల్లడించారు. కాగా, రిజిస్ట్రేషన్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయకపోవడం గమనార్హం. ఈ విలువల సవరణ ద్వారా ఏడాదికి రూ.1,500 కోట్ల వరకు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈనెల 5వ తేదీ నుంచి కొత్త విలువలు అమల్లోకి రానున్న నేపథ్యంలో గురువారం ఒక్క రోజే పాత విలువలు అమల్లో ఉంటాయి కాబట్టి ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉద యం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటలవరకు పనిచేయాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హన్మంతు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.

రేవంత్ ఆలోచన.. అరవింద్ నివేదిక ఆధారంగా

రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ఈనెల 5వ తేదీ నుంచి భూముల విలువలను సవరిస్తున్నట్టు మంత్రి పొంగులేటి వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన, ఆర్థికనిపుణుడు అరవింద్ సుబ్రమణియం ఇచ్చిన నివేదికల ఆధారంగా ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోవడంతోపాటు విస్తృత స్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే నిర్ణయం తీసుకున్నా మని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'బీఆర్ఎస్ ప్రభు త్వం సమగ్ర కసరత్తు లేకుండానే అశాస్త్రీయ పద్ధతుల్లో 2021--22 సంవత్సరంలో కేవలం 6 నెలల వ్యవధిలోనే రెండుసార్లు భూముల విలువలను పెంచింది. ఈ భారీ అంతరం కారణంగా భూలావా దేవీల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతు న్నాయి. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకే 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో విలువల సవరణ చేపట్టాం. ఈ నిర్ణయం రాష్ట్రాభివృద్ధికి, భూలావాదేవీల్లో పారదర్శ కతతో పాటు ప్రభుత్వ వృద్ధికి దోహదపడనుంది'అని ఆ ప్రకటనలో పొంగులేటి వెల్లడించారు.

# ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంపై నిర్ణయం వాయిదా

హైదరాబాద్, ఢిల్లీ: రాష్ట్రంలో రెండు కొత్త జాతీయ రహదారులకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563) సెక్షన్ల అభివృద్ధికి బుధవారం ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలోనే ఈ రెండు జాతీయ రహదారుల పనులను ప్రారంభించడానికి కావాల్సిన ప్రక్రియను ఎన్‌హెచ్ఏఐ పూర్తి చేసింది. తాజాగా ఈ రహదారులకు సీసీఈఏ ఆమోదం చెప్పడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు ప్రారంభం కానున్నాయి. ఈ రెండు రహదారులను రూ.7,597.16 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 190 కిలోమీటర్ల మేర నాలుగు వరుసలుగా అభివృద్ధి చేయనున్నారు. మూడు ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టనున్నారు. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల(ఎన్‌హెచ్-63) రహదారి పనులను హ్యామ్ పద్ధతిలో, జగిత్యాల-కరీంనగర్ రహదారిని బీవోటీ పద్ధతిలో చేపట్టనున్నారు. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల జాతీయ రహదారి నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల మీదుగా వెళ్తుంది. ఈ మార్గంలో అంక్సాపూర్, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి, లక్షెట్టిపేట, మంచిర్యాల వంటి ప్రధాన ప్రాంతాలు ఉన్నాయి. జగిత్యాల-కరీంనగర్ పరిధిలో పోతారం, గంగాధర, కరీంనగర్ వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ సమస్యను అధిగమించడానికి ఈ ప్రాంతాల వద్ద బైపాస్ రోడ్లను నిర్మించనున్నారు. గంటకు 100 కి.మీ. వేగంతో ప్రయాణించేలా ఈ రహదారులను డిజైన్ చేశారు. ఈ రెండు జాతీయ రహదారుల విస్తరణ పూర్తయితే రాకపోకలు వేగం పుంజుకుంటాయి.

ఆర్మూర్-మంచిర్యాల మధ్య ప్రయాణ సమయం సుమారు గంట 30 నిమిషాలు, జగిత్యాల-కరీంనగర్ మధ్య 45 నిమిషాలు తగ్గనుంది. పీఎం గతిశక్తి పథకానికి అనుగుణంగా రూపొందించిన ఈ రెండు జాతీయ రహదారుల ప్రాజెక్టుల పరిధిలో 5 ఆర్థిక కేంద్రాలు, 7 సామాజిక కేంద్రాలు, 8 లాజిస్టిక్ కేంద్రాలు అనుసంధానమవుతాయి.

### అనుసంధానత ఇలా...

ఆర్థిక కేంద్రాలు: సిద్దిపేట, వరంగల్ అర్బన్ ఎస్ఈజెడ్‌లు, నిజామాబాద్, సిద్దిపేటలలోని మెగా ఫుడ్‌పార్కులు, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఫిషింగ్ సీఫుడ్ క్లస్టర్ .

సామాజిక కేంద్రాలు: వేములవాడ, కొండగట్టు, నాగునూర్ ఫోర్ట్, ధర్మపురి, కాళేశ్వరం, లోయర్‌మానేర్ డ్యాం, ఖిలా ఫోర్ట్. రైల్వేస్టేషన్లు: నిజామాబాద్, లింగంపేట-జగిత్యాల. పెద్దపల్లి, కోరుట్ల, మంచిర్యాల, పొద్దూర్, గంగాధర, కరీంనగర్ ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు టెండర్లు పిలిచినా...: ఎన్‌హెచ్ఏఐ గత నెల 20న ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు రెండు ప్యాకేజీల్లో టెండర్లను పిలిచింది. ప్యాకేజీ-1లో సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు 83.518 కి.మీ మేర, ప్యాకేజీ-2లో ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి వరకు 78 కి.మీ మేర టెండర్లను ఆహ్వానించింది. జూలై 7 వరకు బిడ్‌ల సమర్పణకు గడువు ఇచ్చింది. గత నెలలోనే ఈ ప్రాజెక్టుకు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ఎప్రైజల్ కమిటీ(పీపీపీఏసీ) ఆమోద ముద్ర వేసింది. ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ(సీసీఈఏ) నుంచి కూడా ఆమోదం రావాల్సి ఉంది. ఎన్‌హెచ్-63, ఎన్‌హెచ్-563 జాతీయ రహదారులతో పాటు ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి ఆమోదం లభిస్తుందని భావించారు. కానీ ఆర్ఆర్ఆర్ పనులపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మరోసారి నిర్వహించే సమావేశంలో ఈ పనులకు ఆమోదం లభించే అవకాశాలు ఉన్నాయని ఎన్‌హెచ్ఏఐ వర్గాలు అంటున్నాయి.

# తెలంగాణకు మొదటి శత్రువు ఆ పార్టీనే

ఈ ప్రభుత్వ నినాదమే రైజింగ్.. పాలన మాత్రం డిజాస్టర్. దశాబ్దాల తరబడి తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్సే. తెలంగాణవాదులపై తుపాకులు ఎక్కుపెట్టి చంపింది.. వందల మంది తెలంగాణ బిడ్డల ప్రాణాలను బలిగొన్నది.. చివరకు తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది కూడా ఆ పార్టీనే" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్ సినిమా 'ఓజీ'ని ప్రస్తావిస్తూ.. 'తెలంగాణ ఓజీ.. కేసీఆర్. రాష్ట్రాన్ని రక్షణ కవచంలా ఆయన కాపాడుకుంటారు. ఎప్పుడు రావాలో ఆయనకు బాగా తెలుసు' అని తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.

### కచ్చితంగా మోటార్లకు మీటర్లు పెడతారు

"రైతన్నలకు ఉచిత విద్యుత్ అందించడానికి సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యతిరేకి. రైతు డిస్కం పేరిట కుట్రలు చేస్తున్నారు. మోటార్లకు కాకుండా.. ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెడతా అంటున్నారు. మున్ముందు కచ్చితంగా మోటార్లకూ మీటర్లు పెడతారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకే 72 శాతం కాంట్రాక్టులు ఇవ్వాలని.. ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇవ్వకూడదని.. చట్టం తీసుకురండి. మేం మద్దతిస్తాం. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు గురించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం హాస్యాస్పదమే. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే.. మహారాష్ట్ర సీఎం ఇంటి ముందు ఆమరణ నిరాహారదీక్ష చేయాలి. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కడితేనే ఎన్నికలకు పోతామని గతంలో మంత్రి పొంగులేటి చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండాలి. తెలంగాణలో మోదీ.. రేవంత్‌రెడ్డిల జోడీ ప్రభుత్వం నడుస్తోంది. మరో 15-20 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా.. అడ్రస్ గల్లంతు చేసేది రేవంత్‌రెడ్డే. వచ్చే ఎన్నికల్లో కొడంగల్‌లో ఆయన్ను ఓడిస్తాం. 90కిపైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి వచ్చేది గులాబీ జెండానే.

జాతీయవాదం ముసుగులో ఆర్థిక ప్రాంతీయవాదం కరెక్టా?

జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపైనా కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "పవన్ కల్యాణ్.. ఒక్కటి గుర్తుపెట్టుకోవాలి. ముమ్మాటికీ తెలంగాణ.. ఇక్కడున్న నాలుగు కోట్ల మంది జాగీరే. మీరూ రండి.. మీ కుటుంబాలు, వ్యాపారాలు ఇక్కడే ఉన్నాయి. ఉండండి.. ఎవరొద్దన్నారు? ప్రాంతాలుగా విడిపోయినా.. ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. ప్రాంతీయవాదం.. ఉగ్రవాదం అంటూ మాట్లాడారు. మద్రాస్ నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుచేయాలని ఆనాడు పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేశారు. అది కూడా ప్రాంతీయవాదం అంటారా? ప్రధానమంత్రి మోదీ.. గుజరాత్ మీద ప్రేమతో తెలంగాణకు వచ్చిన పరిశ్రమలను వారి రాష్ట్రానికి తరలించుకుపోయారు. మరి జాతీయవాదం ముసుగులో చేస్తున్న ఈ ఆర్థిక ప్రాంతీయవాదం కరెక్టా? దేశభక్తి గురించి పవన్ కల్యాణ్ దగ్గర పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. నిజాంకు వ్యతిరేకంగా కదం తొక్కిన నేల ఇది. మాకు పోరాటాలు, త్యాగాలు కొత్తకాదు. పవన్ కల్యాణ్‌ను ఏపీ ఉపముఖ్యమంత్రిగా గౌరవిస్తాం. కళాకారుడిగా అభిమానిస్తాం. సోదరుడిగా ఇంటికొస్తే బిర్యానీ పెడతాం. అంతేగానీ మా సచివాలయంలో కూర్చొని పెత్తనం చేస్తామంటే ఒప్పుకోం. ఎవరు.. ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చు. కానీ, ఏ ప్రాంతంలోనైతే పోటీ చేయాలనుకుంటున్నారో.. ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షలు, వారి మనోభావాలు, పోరాటాలు, త్యాగాలు కూడా మీరు తెలుసుకోవాలి. అయినా జనసేన కొత్తగా తెలంగాణలో పోటీ చేసేదేముంది? 2018లో చంద్రబాబు పోటీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో మీరు పోటీ చేశారు కదా? 11రోజులు అన్నం ముట్టకుండా ఉన్న వ్యక్తి.. మళ్లీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీటింగ్ పెట్టాల్సిన అవసరం ఉందా? తెలంగాణ ఏర్పాటు ఇష్టం లేదని డైరెక్టుగా చెప్పకుండా.. విభజించిన పద్ధతి నచ్చలేదని డొంక తిరుగుడు మాటలెందుకు? ఈ రాష్ట్రం వేలమంది బలిదానాలతో ఏర్పడింది. త్యాగాల నెత్తురుతో తడిచిన నేల ఇది. ఎప్పుడు ఏకతాటిపైకి వచ్చి ఎలా కొట్లాడాలో తెలంగాణ సమాజానికి బాగా తెలుసు. సెక్షన్ 8ని అడ్డం పెట్టుకొని.. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలన్న కుట్ర గతంలో కొంతజరిగింది. మరోసారి అలాంటి ప్రయోగాలు చేస్తారని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అలాంటి ప్రయోగం చేస్తే.. తెలంగాణలో మరో బలమైన ఉద్యమం వస్తుంది. ఆ ఉద్యమానికి భారాస నాయకత్వం వహిస్తుంది" అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మాస్కో ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ పై ప్రత్యేక ఆసక్తి

ప్రజా రవాణా వ్యవస్థల్లో ఇదొకటని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. భారత్‌లో కూడా ఇటువంటి సమగ్ర, సాంకేతిక రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తన రష్యా పర్యటనలో భాగంగా రెండో రోజు ఆయన మాస్కోలోని ఈ అత్యాధునిక రవాణా అభివృద్ధి కేంద్రాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేష్ బృందానికి మాస్కో రవాణా శాఖ ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. అటానమస్ ట్రాన్స్‌పోర్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ విభాగాధిపతి పావెల్ బోక్షా, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ హెడ్ ఓల్గా పిచికోవా, సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ అలెగ్జాండర్ సువోరోవ్, ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ డైరక్టర్ జనరల్ సలహాదారు మస్తిస్లావ్ ఇసాకోవ్ వంటి కీలక అధికారులు లోకేష్ బృందాన్ని స్వాగతించి, సెంటర్ కార్యకలాపాలను వివరించారు. అనంతరం, మాస్కో అటానమస్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్ అభివృద్ధి, దాని ప్రత్యేకతల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా మాస్కో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్ పనితీరు, కార్యకలాపాల గురించి లోకేష్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా అక్కడి అధునాతన టికెటింగ్ సిస్టమ్స్, డెవలప్‌మెంట్ లేబరేటరీని ఆయన బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, మాస్కో రవాణా వ్యవస్థలోని ప్రత్యేకతలను ప్రస్తావించారు. "ఇక్కడ మెట్రో, బస్సులు, ట్రాలీలు, ఎలక్ట్రిక్ రైళ్లతో పాటు బైక్-షేరింగ్, స్కూటర్ల వరకు అన్నీ ఒకే పర్యావరణ వ్యవస్థ కిందకు తీసుకురావడం అభినందనీయం. ప్రయాణికులు ఒకే మొబైల్ అప్లికేషన్ ద్వారా వాటన్నింటినీ సులభంగా ఉపయోగించుకునే సౌకర్యం కల్పించడం గొప్ప విషయం" అని అన్నారు. సబర్బన్ ప్రాంతాలను ప్రధాన నగరంతో అనుసంధానిస్తూ, మెట్రోపై రద్దీని తగ్గించేందుకు దోహదపడుతున్న 'మాస్కో సెంట్రల్ డయామీటర్స్ (ఎంసీడీ)' ప్రాజెక్టు ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. "మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్, ట్రాన్స్‌పోర్ట్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సెంటర్లు కృత్రిమ మేధస్సు (ఏఐ), సీసీ కెమెరాల ద్వారా నగరం మొత్తం ట్రాఫిక్, భద్రతను పర్యవేక్షిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఈ సాంకేతికత ఎంతగానో సహాయపడుతుంది. ఇలాంటి వ్యవస్థలు మన దేశంలో కూడా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని లోకేష్ స్పష్టం చేశారు. ఈ పర్యటన ద్వారా తెలుసుకున్న అంశాలను భవిష్యత్తులో మన రాష్ట్రంలో అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

## వచ్చీరావడంతోనే వరాల జల్లు కురిపించిన డీకే శివకుమార్...

ముఖ్యంగా విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని వరాల జల్లు కురిపించారు. ఇవాళ (జూన్ 3న) బెంగళూరులోని లోక్ భవన్ గ్లాస్ హౌస్‌లో పార్టీ నేతలు, మత పెద్దల సమక్షంలో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో ఆయన సీఎంగా ప్రమాణం చేశారు. అధికారంలోకి వస్తూనే, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందిస్తామని తొలి కీలక ప్రకటన చేసి విద్యార్థులకు శుభవార్త అందించారు. గతంలో ఉప ముఖ్యమంత్రిగా, బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవంతో డీకే శివకుమార్ 'బ్రాండ్ బెంగళూరు' నినాదంతో ముందుకు వెళ్తున్నారు. నగరంలో దీర్ఘకాలంగా ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది గంటల్లోనే ఆయన ప్రకటించిన ప్రధాన హామీలు, పథకాలు ఈ విధంగా ఉన్నాయి:

ఉచిత బస్ పాసులు:

రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలు: జాబ్ కాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు. సుమారు 50,000 ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దీనిపై తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. ప్రైవేట్ ఉపాధి: కర్ణాటక యువతకు ప్రాధాన్యతనిస్తూ నైపుణ్య శిక్షణతో కూడిన ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. యువక సంఘాలు: క్రీడలు, సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10,000 'భారత్ జోడో యువక సంఘాల'ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి సంఘానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. రోడ్ల అభివృద్ధి: గుంతలు, ట్రాఫిక్‌తో సతమతమవుతున్న బెంగళూరులో రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి కోసం రూ. 2,000 కోట్లు కేటాయించారు. నిర్మాణాల క్రమబద్ధీకరణ: నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. 2,500 చదరపు అడుగుల లోపు ఉన్న ఆస్తులకు వన్-టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. బెంగళూరులో సరైన ప్రణాళిక లేకుండా ఇళు ల్లు నిర్మించారని, ఈ సమస్యను పరిష్కరించేందుకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని శివకుమార్ వివరించారు. మరో రెండేళ్లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఈ హామీలు కొత్త ప్రభుత్వానికి ప్రాధాన్యతలుగా మారనున్నాయి.

## జూన్ 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది భాగస్వామ్యంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగాంధ్ర-2026' పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. జూన్ 21న జరిగే ఈ కార్యక్రమ నిర్వహణ, లక్ష్యాలపై ఆయన అమరావతిలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా అని, దానిని ప్రజా ఉద్యమంగా మార్చి ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ఏడాది 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' (వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించడం) థీమ్‌తో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. "యోగా కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా మార్చుకోవాలి. ఈ లక్ష్యంతో జూన్ నెలను 'యోగా నెల'గా ప్రకటిస్తున్నాం. జూన్ 7 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయి" అని వివరించారు. ప్రధాన కార్యక్రమం అమరావతిలో కృష్ణానది పశ్చిమ బైపాస్ వంతెనపై 25 వేల మందితో నిర్వహిస్తామని, ప్రతి జిల్లా కేంద్రంలో 2 వేల నుంచి 3 వేల మందితో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో పోలీసు సిబ్బంది, కోనసీమలో రైతులు వంటి ప్రత్యేక వర్గాలతో పాటు ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి 56 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించి 'యోగా-టూరిజం'ను ప్రోత్సహిస్తామన్నారు. యోగాంధ్ర-2026 విజయవంతం కోసం రూ.10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించామని, స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా రాష్ట్రంలో 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను, 2.50 లక్షల మంది ట్రైనర్లను తయారు చేయడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సలహాలు, సేవలు తీసుకుంటున్నామని, ఆయన రూపొందించిన 168కి పైగా వీడియోలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. 81424 04888 వాట్సాప్ నంబర్‌కు 'ఎఱ' అని మెసేజ్ పంపిస్తే యోగా వీడియోలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఎశీస్త్రుఅస్ప్తీఖ.ఖజూ.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌ను ప్రారంభించామని, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇషా ఫౌండేషన్, బ్రహ్మకుమారీస్ వంటి సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటున్నట్లు సీఎం వెల్లడించారు. గతేడాది యోగాంధ్ర కార్యక్రమానికి 2.44 కోట్ల మంది నమోదు చేసుకున్న స్ఫూర్తితో ఈసారి కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేసి, యోగాను 365 రోజుల ఉద్యమంగా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## బ్రిడ్జ్ గేమ్‌కు.. పేకాటకు తేడా తెలీదా?

అమరావతి: గొడ్డలి పార్టీకి విధ్వంసం, అడ్డగోలుగా విమర్శించడం తప్ప ఏమీ చేతకాదని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. పేకాటలో ఫస్ట్ వచ్చినా డీఎస్సీలో క్రీడా కోటాలో ఉద్యోగమిచ్చారంటూ వైకాపా నాయకుడు పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. 'అతనికి బుద్ధి, జ్ఞానం ఉన్నాయా? బ్రిడ్జ్ గేమ్‌కు పేకాటకీ తేడా ఏంటో, దానికి నిర్వచనమేంటో కూడా అతనికి తెలీదు. ఒలింపిక్ అసోసియేషన్ కింద వివిధ క్రీడలకు వేర్వేరు సంఘాలు ఉంటాయి. కేంద్రం వాటిని సంప్రదించి ఏ క్రీడలకు రిజర్వేషన్ కల్పించాలన్న దానిపై ప్రాధాన్యక్రమంలో వర్గీకరణ చేసి, పాలసీ రూపొందించింది. దాన్నే రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. అయినా వైకాపా నాయకులకు అన్ని తెలివితేటలు ఉంటే ఈ రోజు ఈ పరిస్థితిలో ఉండేవారు కాదు' అని సచివాలయంలో యోగాంధ్రపై బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చంద్రబాబు మండిపడ్డారు. 'నోరు, పేపరు, పేటీఎం బ్యాచ్‌లు ఉన్నాయని ఇష్టానుసారం మాట్లాడితే, పదేపదే అడ్డగోలుగా ప్రచారం చేస్తే ప్రజలు నమ్మేస్తారనుకుంటున్నారు. వారు ప్రజాజీవనాన్ని స్తంభింపజేస్తున్నారు. వాళ్లు చేసే దద్దమ్మ పనులకు ప్రజలు ఇబ్బంది పడాలా? గొడ్డలి పార్టీ కార్యకర్తలు కర్రలతో రోడ్లపై వీరంగం వేస్తూ, హింసాకాండకు పాల్పడుతున్నారు. వైకాపా నాయకులకు దమ్ముంటే, సత్తా ఉంటే, డీఎస్సీలో తప్పు జరిగినట్టు సమాచారం ఉంటే బయట పెట్టాలి. ఉద్యోగం రానివారి వద్దకు వెళ్లి డీఎస్సీలో తప్పు జరిగిందని రెచ్చగొట్టడం సరికాదు. ఆరోపణలు పక్కా సమాచారంతో ఉండాలే తప్ప, గాలి పోగేసి మాట్లాడితే, బురద జల్లితే ఎవరూ నమ్మరు.అసత్యాన్ని పదే పదే చెబితే ప్రజలు నమ్మేస్తారన్న భ్రమలో వాళ్లు బతుకుతున్నారు. రాజకీయాల్లో ఆరోగ్యవంతమైన పోటీ ఉండాలి. విధ్వంసమే ఎజెండాగా పనిచేస్తున్న వైకాపా వంటి పార్టీల గుర్తింపును ప్రజలే రద్దు చేయాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'వైకాపా హయాంలో ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు సరికదా విద్యారంగానికి వాళ్లేదో బ్రహ్మాండమైన సేవ చేసేసినట్టు, విద్యారంగ ప్రమాణాలే మారిపోయినట్టు ఊదరగొట్టారు. మెగా డీఎస్సీ వేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మొదటి సంతకం దానిపైనే పెట్టాను. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించాం. అర్హులకే ఉద్యోగాలిచ్చాం' అని సీఎం వివరించారు.

## వ్యవసాయం, సాగునీటి నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో పని చేయాలి ... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, జూన్ 3:లోకల్ గైడ్ :జిల్లాలో వ్యవసాయం, సాగునీటి నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బుధవారం ఇరిగేషన్, హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ నానో యూరియా ప్లస్ వినియోగంపై రైతుల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.వరి కోతల అనంతరం పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా పంట అవశేషాలను కాల్చినట్లయితే జరిమానాలు విధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పొలాల్లో మంటలు పెట్టడం వల్ల అవి అదుపు తప్పి చెట్లు, పక్కనే ఉన్న పంటలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తదితర ఆస్తులకు నష్టం కలిగించే ప్రమాదం ఉందని, ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని స్పష్టం చేశారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులను పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్, కూరగాయలు, తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు పంట మార్పిడి విధానం, యూరియా వినియోగాన్ని తగ్గించే పద్ధతులపై క్రమం తప్పకుండా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.గ్రామాల వారీగా బోర్‌వెల్ ఆధారంగా సాగు చేసే రైతులు, కాలువలపై ఆధారపడి, బోర్ల ద్వారా సాగు చేసే రైతులు, చివరి ఆయకట్టు రైతులను ముందుగానే గుర్తించాలని సూచించారు. తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో వీరు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉన్నందున బోర్‌వెల్ ఆధారంగా వరి సాగు చేయడం రైతులకు లాభసాటిగా ఉండదని పేర్కొన్నారు.చివరి ఆయకట్టు ప్రాంతాల రైతులను ప్రత్యేకంగా మ్యాపింగ్ చేసి స్థానిక సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల భాగస్వామ్యంతో ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.అనంతరం సాగునీటి సరఫరా, తదితర అంశాలపై ఇరిగేషన్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సాగునీటి లభ్యతపై రైతులకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, హార్టికల్చర్, ఇరిగేషన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులుగా అబ్బోజు మదనాచారి. ప్రధాన కార్యదర్శిగా పిట్టల రామకృష్ణ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .జూన్ 4 .(లోకల్ గైడ్)టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభ నకిరేకల్ లో నిర్వహించారు . ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి నల్లగొండ జిల్లా చిన్న పత్రికల సంఘం జిల్లా కమిటీని ప్రకటించారు.జిల్లా గౌరవ అధ్యక్షులుగా గంగాధర వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులుగా అబ్బోజు మదనాచారి, జిల్లా ఉపాధ్యక్షులుగా ఇమ్మడి పాక వెంకన్న, గుడిపాటి శ్రీనివాసులు ,ఎండి షరీఫ్ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శిగా పిట్టల రామకృష్ణ, సహాయ కార్యదర్శులు గా కె.జగదీశ్వర చారి, ఎన్ కృష్ణారావు, మహమ్మద్ యజాసోద్దీన్, జిల్లా కోశాధికారి గా పొట్టుముత్తు అశోక్, కార్యవర్గ సభ్యులుగా ఏ.శంకర్ రెడ్డి, కుదుస్. గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ ఎన్నికైనట్టు మహాసభలో ప్రకటించారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా తొలి విడత వార్డు సభలు.

12 డివిజన్లలో ప్రత్యేక వార్డు సభలు -- ప్రజలు భాగస్వాములు కావాలి .

మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి జూన్ 4.( లోకల్ గైడ్).రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా గురువారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తొలి విడతగా 12 డివిజన్లలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ డివిజన్ నెం. 01, 02 మరియు 03లలో నిర్వహించిన వార్డు సభలకు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలోని 48 డివిజన్లలో నాలుగు విడతలుగా వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 04.06.2026న 12 డివిజన్లు, 06.06.2026న 12 డివిజన్లు, 08.06.2026న 12 డివిజన్లు , 10.06.2026న 12 డివిజన్లలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వార్డు సభల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, స్థానిక సమస్యలను గుర్తించడం, ప్రజల సూచనలు స్వీకరించడం మరియు పౌర సేవలను మరింత మెరుగుపరచడమేనని కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి వద్ద చెత్తను తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త మరియు ప్రత్యేక సంరక్షణ చెత్త గా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను మూలం వద్దనే వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన నగర నిర్మాణంతో పాటు వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ సాధ్యమవుతుందని వివరించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీలలో చెత్త వేయకూడదని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణ చర్యలకు సహకరించాలని ప్రజలకు సూచించారు. అలాగే తాగునీటిని మరిగించి తాగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. వార్డు సభలలో ప్రజల నుండి తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీలు, వీధి దీపాలు, రహదారులు, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం తదితర అంశాలపై వినతులు, సూచనలు స్వీకరించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.నగర ప్రజలందరూ తమ డివిజన్లలో నిర్వహించే వార్డు సభలకు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న అవగాహన సందేశాలను ఇంటింటికీ చేరవేయడంలో భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత డివిజన్ల కార్పొరేటర్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ఉగ్రవాదంతో పోల్చడాన్ని సహించం.

తెలంగాణ రాష్ట్రం ముమ్మాటికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల జాగీర్.

ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు మంద నాగేష్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 4. (లోకల్ గైడ్).మొన్న తెలంగాణ రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్ లో తెలంగాణ అస్తిత్వంపై మరియు ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను ఉగ్రవాదంతో పోల్చడాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు మంద నాగేష్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం మమ్మాటికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల జాగీర్గా చెప్తాను అన్నారు . తెలంగాణ వాదంపై విషం కక్కుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యావత్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా సమావేశాలు సభలు పెట్టుకోవచ్చు ఎలాంటి అభ్యంతరం లేదు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక రాజకీయ పార్టీ దేశంలో ఎక్కడైనా పోటీ చేయొచ్చు ఎన్నికలలో గెలవచ్చు దానికి ఎలాంటి అభ్యంతరం లేదు కానీ తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవించి దేశ పార్లమెంట్లో ఆమోదం పొంది రాజ్యాంగ ప్రక్రియ ద్వారా ఏర్పడినటువంటి రాష్ట్రాన్ని ఉగ్రవాదంతో పోల్చడాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలైన తర్వాత తెలంగాణలో ఎక్కడ కూడా సీమాంధ్రలో ఈనాడు కూడా ఎలాంటి ఘర్షణలకు గానీ అపోహలు కానీ తావు లేకుండా తమ వ్యాపారాలను తమ ఉద్యోగాలను నిర్వహించుకుంటున్నారు ఇలాంటి స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని చెడగొట్టడానికి కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి వాటిని తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైనది కాబట్టి తెలంగాణ ప్రజలు మమేకమై ఇలాంటి రాజకీయ పార్టీలను తెలంగాణలో స్థానం లేదనే విషయాన్ని రుజువు చేయాల్సిన అవసరం ఏర్పడింది ఇప్పటికైనా రాజకీయ పార్టీలు తెలంగాణ ప్రాంతంలో తమ ప్రచారాలను తమ కార్యక్రమాలను నిర్వహించుకోవాలి కానీ ఇక్కడి ప్రజల మనోభావాలను అస్తిత్వాలు పై అవాకులు చివాకుల పేలితే వారికి మరోసారి తెలంగాణ ఉద్యమ రుచిని చూపించాల్సి వస్తుందని విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ హెచ్చరిస్తుంది

## చింతకాని పోలీస్ స్టేషన్ ఖమ్మం...



లోకల్ గైడ్ ‘ ఖమ్మంసైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన , రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన: చింతకాని ఎస్సై‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక’లో భాగంగా గురువారం చింతకాని మండలం వందనం గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో చింతకాని పోలీసుల ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల నివారణ, గంజాయి (మత్తు పదార్థాల) నిర్మూలన మరియు సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరేందర్ మాట్లాడుతూ..నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ చాలా అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో అమాయకులను బురిడీ కొట్టిస్తూ డబ్బులు కాజేస్తున్నారన్నారు. వ్యక్తిగత సమాచారం, ఓటీపీ లేదా బ్యాంక్ వివరాలను ఎవరికీ షేర్ చేయవద్దని, ఏదైనా అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయకూడదన్నారు.గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాల వాడకం వల్ల యువత భవిష్యత్తు అంధకారమవుతోందన్నారు. విద్యాసంస్థలు, పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా గంజాయి దందా పెరిగిపోతోందని, దీనివల్ల యువత ఆరోగ్యం క్షీణించి, చదువును మధ్యలోనే ఆపేయడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం జరుగుతోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ ఉండాలన్నారు. గంజాయికి బానిసైన యువతకు నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించి, డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంచడానికి క్రీడలు, యోగా, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల వైపు మళ్లించాలన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అతివేగాన్ని నియంత్రించడం, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించడం, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్లు, మద్యం వంటి పరధ్యానాలకు దూరంగా ఉండటం అత్యంత ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి (పీ=హా), సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని హర్షితను అభినందించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .జూన్ 4. (లోకల్ గైడ్)నకిరేకల్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని పొట్టబత్తుల హర్షిత బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడంతో ఆమెను ప్రభుత్వ విప్ ఒ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు.ఈ సందర్భంగా హర్షితను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ రూ. 10 వేల ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, హర్షిత సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

## నకిరేకల్ పట్టణంలో చర్చి భూమి పూజ. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 4. (లోకల్ గైడ్).నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఉమ్మడి పాల మూరు జిల్లా కు సీఎం రేవంత్ రెడ్డి రాక ...

--- సీ ఎం పర్యటనను విజయవంతం చేయుటకు కాంగ్రేస్ పార్టీ శ్రేణులు తరలి రావాలి..

-- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి :



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 4:(అంబటిస్వామి ప్రతినిధి). ఉమ్మడి పాలమూరు జిల్లాకు శుక్ర వారం రానున్నా సీంఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రేస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పాలమూరు ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టుల సందర్శన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు సీ ఎం చేయనున్నారని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం ఉద్దండపూర్, మధ్యాహ్నం 5 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వనపర్తి, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు, వనపర్తి పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ మహిళ నాయకురాల్లు తదితరులు భారీగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు .

## మంగంపల్లి ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

--- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి .

పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి :

--- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..




వనపర్తి లోకల్ గైడ్ జూన్ 4 :(అంబటి స్వామి ప్రతినిధి)పెద్దమండడి మండలం మంగంపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి చెప్పారు. గురువారం పెద్దమండడి మండలం మంగంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, బాల్యవి వాహాల నిర్మూలన, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, వన మహో త్సవం, జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితరాంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి ప్రజల మెప్పు పొందుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పైనే సీఎం తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. కేవలం వనపర్తి నియోజకవర్గం లోని మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం 30 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఐదు లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రజా ప్రభుత్వం 10 లక్షల కు పెంచిందన్నారు. పేద ప్రజలు విద్యుత్ భారం ఇబ్బందులు పడకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. అదేవిధంగా రైతులకు రైతు భరోసాతో పాటు రెండు లక్షల రుణమాఫీని చేసి అండగా నిలుస్తుంది అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసి అన్ని ప్రభుత్వ పాఠశాల ల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తుం దని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు. తన సొంత గ్రామమైన మంగంపల్లిని ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పైలట్ గ్రామంగా ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. మంగంపల్లి గ్రామంలో ఒక్క పూరిగుడిస కూడా లేకుండా అన్ని పక్క ఇండ్లే ఉండే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నూతన గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాలతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీలను కూడా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేయడం కోసం తన వంతుగా రూ. 10 లక్షలు కేటాయిస్తానని, జిల్లా కలెక్టర్ ద్వారా మరో రూ.10 లక్షలు తెప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగంపల్లి గ్రామంలోని ప్రతి ఇంటికి సి ఎస్ ఆర్ నిధులతో సోలార్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఇప్పటికే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో ఏ కార్యం జరిగిన ఐదు మొక్కలు నాటే పద్ధతిని ప్రారంభించాలని తద్వారా మన గ్రామాన్ని మోడల్ గా తీర్చిదిద్దేందుకు అడుగులు పడాలని సూచించారు. రైతులు కూడా కేవలం వరి మాత్రమే కాకుండా పంట మార్పిడి పద్ధతిని అవలంబించాలని సూచించారు. పామాయిల్ వంటి తోటలను పెట్టేందుకు మొగ్గు చూపాలన్నారు. మహిళలు కూడా ఏదైనా వ్యాపారం చేసేందుకు ముందుకు వస్తే రుణ సదుపాయాన్ని కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేడు నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో మంగంపల్లి గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులందరూ ఉపాధి హామీ కింద ఇంకుడు గుంతలు తీసుకుంటామని తెలియజేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మంచి నిర్ణయం తీసుకున్న గ్రామ పాలకవర్గాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి సదుపాయాలు కలుగుతాయి అన్నారు. అదేవిధంగా గ్రామంలో గత ఐదేళ్ల వ్యవధిలో 18 ఏళ్ల నుండి 50 ఏళ్లలోపు వ్యక్తులు ఎవరైనా మరణిస్తే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని రూ. 20 వేల లబ్ధి పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తుందని ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలని సూచించారు. అమ్మాయిలకు బాల్యవివాహాలు చేయకుండా ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చాయని అందువలన ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఎంపీడీవో పరిణత, ఎస్సై జలంధర్ రెడ్డి, వార్డు సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు, ప్రజలు, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి మండలం లో పర్యటించిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు మనీషా లక్ష్మి మదన్ లాల్

నూతన వధువరులకు ఆశీర్వాదం





ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 4 : వైరా నియోజకవర్గం సింగరేణి మండలం మాణిక్యారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు మనిషా లక్ష్మీ మదన్ లాల్ విస్తృతంగా పర్యటించారు . మాజీ సర్పంచ్ భూక్యా రంగారావు కుమారుడి వివాహ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించారు. శుభాకార్యాంకు వచ్చిన కార్యకర్తలను , అతిధులను వారి యొక్క యోగ యోక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తన తండ్రి మదన్ లాల్ ఆశయ సాధన కోసం తాను ప్రజాక్షేత్రంలోకి వచ్చినట్టు తెలిపారు . ఈ కార్యక్రమంలో మనిషాలక్ష్మీ వెంట సింగరేణి మండల మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్ , వాంకుడోత్ జగన్ నాయక్ , డొంకెన రవీందర్ , లకావత్ రాము , ధారావత్ వికాస్, మాజీ సర్పంచ్ కర్సం సత్యనారాయణ , మాజీ ఎంపీటీసీ శివరాత్రి అచ్చయ్య, పార్వతి , జడల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుట్టకిందగుంపు గ్రామంలో గోడౌన్ నిర్మాణానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శంకుస్థాపన

-15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం రైతు పండించిన ప్రతి పంట గింజను కొనడమే ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 4 : రైతుల ప్రయోజనం కోసమే గిడ్డంగుల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగానే సింగరేణి మండల పరిధిలోని గుట్ట కింది గుంపు గ్రామంలో 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి పూనుకున్నట్లు రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల నుండి వారు పండించిన ప్రతి పంటగింజను కొనడమే లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తూ వస్తున్నదని తెలిపారు.వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ సింగరేణి మండల పరిధిలో ఉన్నటువంటి మెజారిటీ గిరిజన రైతాంగానికి గోదాం ఎంతగానో లాభదాయకంగా ఉంటుందని అన్నారు.ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు.అనంతరం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూడా చైర్మన్ దుర్గా ప్రసాద్,ఎమ్మార్వో వెంకటేశ్వర్లు,ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్,సొసైటీ చైర్మన్ సొసైటీ దుగ్గినేని శ్రీనివాసరావు,జిల్లా నాయకులు పగడాల మంజుల,పర్సా పట్టాభి రామారావు,స్థానిక సర్పంచ్ ఉండం రాఘవులు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,ఏపీఎం వెంకటేశ్వర్లు,ఏఈలు వెంకన్న,నరేందర్,సిఐ సాగర్, ఎస్సై బైరు గోపి,సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్,సర్పంచులు మేదరి వీరప్రతాప్,హీరాలాల్,కిరణ్,హనుమంతు,మత్రు నాయక్, వడ్డే సులోచన,రాందాస్ నాయక్, భూక్యా పద్మ,కాంగ్రెస్ మండల నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి వాంకుడోత్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు పునాది.. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్

-అవినీతికి తావులేకుండా నాణ్యమైన దర్యాప్తు, కమ్యూనిటీ పోలీసింగ్‌పై ఎస్ఐలకు దిశానిర్దేశం





సైబరాబాద్, జూన్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక బ్రీఫింగ్, ఇంటరాక్టివ్ సెషన్‌లో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ సబ్ ఇన్‌స్పెక్టర్లకు కీలక సూచనలు చేశారు. ఎస్ఐలు పోలీసు శాఖకు వెన్నెముకలని, ప్రజలకు మొదటగా స్పందించే అధికారులు వారేనని పేర్కొన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారు లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి పోలీసులపై ప్రజల నమ్మకాన్ని పెంచాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల భాగస్వామ్యంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కేసుల దర్యాప్తులో పారదర్శకత, నిష్పాక్షికత పాటించాలని, సాక్ష్యాధారాల సేకరణ, చట్టపరమైన విధానాలపై అవగాహన పెంపొందించుకుని నాణ్యమైన దర్యాప్తు ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి పూట పట్రోలింగ్, శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలు, స్థానిక వివాదాలపై ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అవినీతికి ఎట్టి పరిస్థితులలోను తావివ్వకూడదని స్పష్టం చేసిన సీపీ, క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తనతో ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. నిరాధార ప్రచారాలు, పుకార్లు శాఖ ప్రతిష్ఠకు నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్.కోటి రెడ్డి మాట్లాడుతూ..ప్రజలతో సత్సంబంధాలు, నిజాయితీ, విధేయత, వృత్తిపరమైన నైపుణ్యాలు, చట్టబద్ధమైన విధి నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్ఐలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి.అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని




లోకల్ గైడ్' ఖమ్మం' కాపాడుకుందాం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్గ్రామాలలో చెత్త నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలివరదల సమయంలో ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలిప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలిఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అపోహలను వీడి ప్రజలు సహకరించాలిఅర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్.ఐ.ఆర్. లక్ష్యంఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టరఖమ్మం రూరల్భవిష్యత్తు తరాల కోసం మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలోనీ రైతు వేదికలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి గ్రామ, వార్డు సభలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే ముఖ్య వేదికలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేసి, ప్రజలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిపై గ్రామస్తులతో చర్చించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తూ, వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో



ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్న నేపథ్యంలో బోర్‌వెల్ సౌకర్యం కలిగిన రైతులు షార్ట్ డ్యూరేషన్ వరి సాగు చేపట్టవచ్చని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామాలలో చెత్తను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న జనాభా నేపథ్యంలో పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని, ప్రస్తుతం స్వచ్ఛమైన తాగునీటి కోసం డబ్బులు చెల్లిస్తున్నామని, భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలి కోసం కూడా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సూచించారు.భవిష్యత్ తరాలు మెరుగైన జీవనం సాగించాలంటే పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఒకేరోజు కుంభవృష్టి తరహా వర్షాలు కురిసి వరదలు సంభవిస్తున్నాయని, అడవుల నరికివేత కారణంగా కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. కోతుల సమస్యకు తక్షణ పరిష్కారం లేదని, గ్రామస్థులు తమ జీవన విధానంలో మార్పులు చేసుకుంటేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లాకు సమగ్ర విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరాన్ని వివరించిన కలెక్టర్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మురుగు కాల్వల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ చర్యలు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.వరదల సమయంలో ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి లోతట్టు ప్రాంతాల నుంచి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలి పోవడం, విద్యుత్ స్తంభాలు, పెద్ద చెట్లు కూలిపోవడం వంటి ఘటనలతో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. రహదారులు, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో అధికారుల హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో సెల్ఫీలు తీసుకోవడం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు.పాతబడిన ఇళ్లలో నివసించే వారు భారీ వర్షాల సమయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు లేదా ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వరదల సమయంలో అనవసరంగా బయటకు వెళ్లవద్దని, విపత్కర పరిస్థితుల్లో హీరో అవ్వాలని ప్రయత్నించవద్దని హితవు పలికారు.ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ద్వారా ఓట్లు తొలగిపోతాయనే ప్రచారం పూర్తిగా అపోహ మాత్రమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం అనంతరం పలుమార్లు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించారని, ఓటరు జాబితా శుద్ధీకరణే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, డూప్లికేట్ ఓట్లు మాత్రమే తొలగిస్తామని చెప్పారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోరని భరోసా కల్పించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి మిగిలిన ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను నమోదు చేసి ప్రభుత్వం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒక దానిని జతచేసి సమర్పించాలని సూచించారు.జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30లోగా సమర్పించాలని సూచించారు.జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి పత్రం సమర్పించాలని తెలిపారు.డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ను విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి జ్యోతి, ఆత్మ పిడి బి.సరిత, ఏవో ఉమా నగేష్, పశువైద్యులు జగ్గులాల్ సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## చిన్న బిల్డర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి: తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్

-సెంట్రింగ్ రేట్ల పెంపును ఏ అసోసియేషన్ సమర్థించలేదు..

బిల్డర్లకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు



సైబరాబాద్, జూన్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక వర్గం అత్యవసర సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణ రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఫెడరేషన్ అధ్యక్షుడు సి.ప్రభాకర్ రావు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ..సెంట్రింగ్ కార్మికుల రేట్ల పెంపు విషయంలో కొందరు సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులు నిర్మాణ స్థలాలకు వెళ్లి బిల్డర్స్ అసోసియేషన్లు రేట్లు పెంచినట్లు ప్రచారం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలపై సంతకాలు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే క్రెడాయ్, నారెడ్కో, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ సహా ఏ అసోసియేషన్ కూడా అధికారికంగా రేట్ల పెంపును ప్రకటించలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సెంట్రింగ్ కాంట్రాక్టర్ల రేట్ల పెంపును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అయితే కార్మికుల సంక్షేమానికి సంబంధించిన హెల్త్ కార్డులు, ఈఎస్ఐ సౌకర్యాలు, ప్రమాదాల సందర్భంలో ప్రభుత్వం నుంచి లభించే ఎక్స్‌గ్రేషియా వంటి అంశాలలో ప్రత్యేక అన్ని అసోసియేషన్లు కార్మికులకు అండగా ఉంటాయని పేర్కొన్నారు. రేట్ల పెంపు అనేది వ్యక్తిగతంగా బిల్డర్, కాంట్రాక్టర్ మధ్య జరిగే వ్యవహారమని, దీనికి అసోసియేషన్లకు ఎలాంటి బాధ్యత లేదన్నారు. అలాగే ఎవరైనా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల ప్రతినిధులు నిర్మాణ స్థలాల వద్దకు వచ్చి బిల్డర్లను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. సమావేశంలో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ మీటర్ల కేటాయింపులో బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా చర్చ జరిగింది. విద్యుత్ శాఖ తీసుకొచ్చిన కొత్త విధానాల వల్ల బిల్డర్లు, గృహ కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనిపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించాలని సభ్యులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిపాదించిన మార్కెట్ విలువల పెంపుపై స్పందిస్తూ, భూముల విలువలు పెంచడంపై అభ్యంతరం లేదని, అయితే అపార్ట్‌మెంట్ల ఎస్ఎఫ్‌టీ రేట్ల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఎఫ్‌టీ రేట్లు పెరగడం వల్ల కొనుగోలు దారులపై స్టాంప్ డ్యూటీ, జీఎస్టీ రూపంలో అదనపు భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోగడ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన విధంగా అఫోర్డబుల్ హౌసింగ్ పథకం కింద స్టాంప్ డ్యూటీలో రాయితీలు కల్పించాలని, మహిళల పేరుపై రిజిస్ట్రేషన్ చేస్తే అదనంగా మరో 1 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం అందించాలని నిర్ణయించారు. అదేవిధంగా 22-ఏ జాబితాలో చేర్చిన భూముల విషయంలో ప్రభుత్వం మరోసారి సమీక్ష చేపట్టాలని కోరారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులతో లేఔట్లు వేసిన ప్రాంతాలు, బిల్డింగ్ పర్మిషన్లు పొంది నిర్మాణాలు పూర్తి చేసి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు పొందిన భవనాలు కూడా సర్వే నంబర్ల ఆధారంగా 22-ఏ జాబితాలో చేరిన సందర్భాలు ఉన్నాయని, ఈ పొరపాట్లను సరిదిద్దాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రగతి నగర్, గ్రేటర్ వెస్ట్ సిటీ, ఉప్పల్, ఈస్ట్ జోన్, కూకట్‌పల్లి జోన్, గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. చిన్న బిల్డర్ల మనుగడ కోసం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేసి ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు అందజేయాలని సమావేశం నిర్ణయించింది. నిర్మాణ రంగం ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూరుస్తోందని, ఈ రంగాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్న బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే నిర్మాణాలను తాత్కాలికంగా నిలిపివేసి నిరసన కార్యక్రమాలు చేపట్టే కార్యాచరణను కూడా రూపొందిస్తామని ప్రతినిధులు హెచ్చరించారు.

## అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన తౌటి రెడ్డి సంతోష్ రెడ్డిపై దాడి..షాపు ధ్వంసం చేశారని ఆరోపణ

-కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నాం.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి



శేరిలింగంపల్లి, జూన్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్‌లో అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినందుకు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ నాయకుడు తౌటి రెడ్డి సంతోష్ రెడ్డి ఆరోపించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అనుచరులు, బినామీలుగా పేర్కొంటున్న ప్రతాప్ రెడ్డి, జ్ఞానశేఖర్, రమణ, చంద్రశేఖర్, కరీముల్లా, ప్రశాంత్ రెడ్డి, ఉదయ్ రెడ్డి, విఠల్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి తదితరులు కొందరు రౌడీలతో కలిసి తనపై దాడి చేశారని ఆయన తెలిపారు. అక్రమ నిర్మాణాల అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా హైకోర్టు దృష్టికి కూడా తీసుకెళ్లిన నేపథ్యంలో తనపై ఈ దాడి జరిగిందని ఆరోపించారు. పెద్ద సంఖ్యలో వచ్చిన వ్యక్తులు తన షాపులోకి బలవంతంగా ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. దాడి సమయంలో తనను తీవ్రంగా కొట్టడంతో పాటు షాపులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని, మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కెళ్లారని, కౌంటర్‌లో ఉన్న రూ.30 వేల నగదును అపహరించారని ఆరోపించారు. అంతేకాకుండా హోటల్‌కు సంబంధించిన సామగ్రిని ధ్వంసం చేసి భారీ ఆర్థిక నష్టం కలిగించారని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అధికారులకు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై ఈ విధంగా దాడులు చేయడం అత్యంత దురదృష్టకరమని తౌటి రెడ్డి సంతోష్ రెడ్డి అన్నారు. ఘటనపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాధితుడికి సంఘీభావం ప్రకటించారు. దాడికి పాల్పడిన వారందరినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుడికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారిపై భయాందోళనలు సృష్టించేలా దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని తౌటీ రెడ్డి సంతోష్ రెడ్డి పేర్కొన్నారు. నిందితులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు.

# ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచాలి



లోకల్ గైడ్ ఖమ్మం"ఉన్నతాధికారులతో సమీక్షలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిఖమ్మం:భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో బీఎస్ఎన్ఎల్ (దీూచీూ) నెట్‌వర్క్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందించాలని, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు లేకుండా నిరంతరాయంగా సేవలు అందేలా చూడాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అధికారులను ఆదేశించారు.?గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో టెలికాం విభాగం (ఐఙ), ఏపీఎల్ఎస్ఏ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. భాస్కరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ జి. గణేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.లక్ష్మణ కుమార్ ఱబమరియు బిఎస్ఎన్ఎల్ హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సి. రమణలతో ఆయన సమీక్ష నిర్వహించారు. 25 కొత్త టవర్ల ఏర్పాటు ఆవశ్యకత వివరించిన ఎంపీఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కేంద్ర టెలికాం కార్యదర్శిని కలిసి ఉభయ జిల్లాల్లో ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్యను అధిగమించడానికి 25 నూతన టవర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలు, సరిహద్దు గ్రామాల్లో ఫోన్, ఇంటర్నెట్ సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను గుర్తించి, సత్వరం చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులు, సాంకేతిక అంశాలను ఎంపీకి వివరించారు.

## తెలంగాణ యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా రఘునాథ్ యాదవ్‌కు శుభాకాంక్షలు

-మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన కాంగ్రెస్ నాయకులు



శేరిలింగంపల్లి, జూన్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ ని తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..రఘునాథ్ యాదవ్ నియామకం యాదవ సామాజిక వర్గానికి గౌరవప్రదమైన విషయమని, ఆయన నాయకత్వంలో కార్పొరేషన్ మరింత అభివృద్ధి సాధించి యాదవుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్ల సంజీవరెడ్డి, వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు శ్రీదేవి, మాదిరెడ్డి మోహన్ రెడ్డి, ముద్దంగుల తిరుపతి, ఎం.డి.మోసిన్ పటేల్, వేణుగోపాల్ రెడ్డి, కుమార్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ఆదర్శనీయుడు గడ్డం ప్రసాద్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..మిరియాల ప్రీతం

-తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో సేవలు అందిస్తున్న నాయకుడు..స్పీకర్ జిపికె



శేరిలింగంపల్లి, జూన్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న గడ్డం ప్రసాద్ కుమార్, ప్రజల మనసులలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందుండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతిగా బాధ్యతలు నిర్వహిస్తూ సభా సంప్రదాయాలను పరిరక్షించడం లోనూ, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలోనూ గడ్డం ప్రసాద్ కుమార్ విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ కి ఆయురారోగ్యాలు, ఆనందం, విజయాలు చేకూరాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని మిరియాల ప్రీతమ్ ఆకాంక్షించారు.

## సుపరిపాలన..సన్నిహితత్వంలో అగ్రస్థానం.. సామాజిక న్యాయంలో దేశానికి ఆదర్శం..

తెలంగాణ రైజింగ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం బాటలు

-ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వం..మియాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎండీ.ఇలియాస్




శేరిలింగంపల్లి, జూన్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరువవుతున్నాయని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు సామాజిక సమానత్వాని కి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలలో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని వివరించారు. సామాజిక న్యాయానికి ప్రతీకగా తెలంగాణ..అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు పొందుతోందని నాయకులు తెలిపారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, మహిళలు తదితర వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన, పారదర్శక పాలన, సంక్షేమ పథకాల సమర్థ అమలు ద్వారా రాష్ట్రం "తెలంగాణ రైజింగ్" దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ.ఇలియాస్ ప్రజల ఆశయాల సాధనకై మరింత కృషి చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 4 : మండల పరిధిలోని మాణిక్యారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భూక్య రంగారావు - సోని ల కుమారుడు వివాహానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులు ఈశ్వర్, సాయి ధనశ్రీ లను ఆశీర్వదించారు. అనంతరం గాదేపాడు మాజీ ఎంపీటీసీ భూక్య జామ్లా సోని లను ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ జడ్పీటీసీలు వాంకుడొత్ జగన్ , ఉన్నం వీరేందర్ , మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు , ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్ , మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ , నాయకులు అజ్మీర వీరన్న , అడపా పుల్లారావు , పత్తి బాబు , బాణోత్ కోటి , వాంకుడొత్ సతీష్ , లంబాడి సంఘం మహిళ నాయకురాలు సుశీల భాయ్ , తదితరులు పాల్గొన్నారు.

## వేముల గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ యాదవ్‌కు ఘన వీడ్కోలు



మిడ్జిల్ జూన్ 4(లోకల్ గైడ్ ):గత ఏడున్నర సంవత్సరాలుగా మిడ్జిల్ మండల పరిధిలోని వేముల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ నరేష్ యాదవ్ బదిలీ కావడంతో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు.వేముల గ్రామంలో విధులు నిర్వహించిన కాలంలో నరేష్ యాదవ్ పార్టీలకతీతంగా గ్రామ ప్రజలందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ సమర్థవంతమైన పరిపాలన అందించారు. యువకులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలతో కలిసి మెలిసి గ్రామాభివృద్ధికి కృషి చేశారు. ఎవరినీ చిన్నచూపు చూడకుండా, ఇబ్బందులకు గురి చేయకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి గ్రామ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, నరేష్ యాదవ్ బాలానగర్ మండలంలోని గౌతాపూర్ గ్రామంలో కూడా ఇదే విధమైన సేవాభావంతో పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొంది జిల్లా పంచాయతీ అధికారి, జెడ్పీ సీఈవో స్థాయికి ఎదగాలనిహృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. పిల్లాపాపలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత పెరుమాళ్ల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి కృష్ణయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మంద జంగాయ్య , ప్రస్తుత సర్పంచ్ కెంగూరి నాగమ్మ--అంజయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాసులు గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ దేవిని శ్యామ్, రఘుపతి రెడ్డి, పాండుగౌడ్ మచిగుండ్లపల్లి ఉపసర్పంచ్ బర్రె జనార్ధన్, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ్, జీపీఓ భాషా, నూతన పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం వైద్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



లోకల్ గైడ్' ఖమ్మంఖమ్మం జూన్మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ×చీఖజ రాష్ట్ర మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు ఆధ్వర్యంలో నగర ఱత్బఎ అధ్యక్షులు నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షతన ఈరోజు స్థానిక మిషన్ భగీరథ ఎఎ గారి ఆఫీసులో జరిగిన ధర్నా కార్యక్రమంలో కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్పొరేషన్ ద్వారా నే జీతాలను అందించాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్లో ఉన్న జీతాలను ఇప్పించాలని ఏజెన్సీ లను రద్దు చేయాలని వారికి నేత భర్తల కాంట్రాక్టు ద్వారా అధికారులు కమిషన్ లు పొంది కేవలం సగటు మనిషి కి కల్పించాల్సిన వేతనాలను కూడా విస్మరిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్మికులు వాపోయారు ప్రజా ప్రభుత్వంలో వారికి న్యాయం జరిగేలా ఱత్బఎ జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తుందని త్వరలోనే మంత్రి సీతక్క ని కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరాలని నిర్ణయించారు ఈకార్యక్రమంలో జిల్లా మిషన్ భగీరథ అధ్యక్షులు వేల్పుల అనంత రాములు , ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణవర్కింగ్ ప్రెసిడెంట్ మధు సుధాన్ రెడ్డి, నగర ఉపాధ్యక్షులు సిద్దాల నగేష్ బొడ్ల నర్సింహారావు , కూతురు నాగేశ్వరరావు , జంగా నరసింహారావు , ఖాజా, రాజబాబు, ప్రసాద్ కారుమంచి , బమ్మ నరసింహారావు , ఏదునూరి సురేష్ , తాళ్లూరి నవీన్ , తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-ప్రజా సేవలో చిరకాలం కొనసాగాలని ఆకాంక్ష



పఠాన్ చేరు, జూన్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టీ. హరీష్ రావు జన్మదిన సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్)తో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే జీఎంఆర్, తుమ్మల పాండురంగా రెడ్డి ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.రి

## పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

ఏ ఎం సి చైర్మన్ శివారెడ్డి



నారాయణపేట జూన్ 4:నారాయణపేట మున్సిపా లిటీ పరిధిలోని 14 వ వార్డు లో రేష్మాబేగం మహమ్మద్ జాఫర్ తాజ్ యొక్క నిర్మాణం పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇంటిని గురువారం పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి,వార్డు కౌన్సిలర్ యల్.అరుణ మనో హర్ గౌడ్, మున్సిపల్ కమిష నర్ శంకర్ లు ప్రారంభించా రు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కౌన్సిలర్ అరుణ మనోహర్ గౌడ్, లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోం దని అన్నారు. ముఖ్యమం త్రి.రేవంత్ రెడ్డి నాయక త్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొ న్నారు.స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం.శివకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో 14వ వార్డు కు మొత్తం 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో ఇప్పటికే 16 ఇండ్ల నిర్మాణం పూర్తై లబ్ధిదారు లకు అందుబాటులోకి వచ్చా యని తెలిపారు. మిగిలిన ఇండ్లు కూడా వేగంగా నిర్మా ణం జరుగుతున్నాయని చెప్పారు.ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి నారాయణపేట పట్టణ అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియా డారు.అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఎండి.సలీం,కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్య క్షులు మహిముద్ ఖురేషి, సీనియర్ నాయకులు భీంచందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రమేష్,పళ్ళ అనిల్,యూసుఫ్ తాజ్,వెంకటేష్ గౌడ్, ఎరుకలి వెంకటయ్య, జబ్బార్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజాప్రతినిధులు, లబ్ధి దారులు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# భావి తరాలకు నష్టం వాటిల్లకుండా బాధ్యతగా వ్యవహరించాలి

గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు

పాల్గొన్న పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 04 : భావి తరాలకు నష్టం జరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అన్నది ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతతో మెలగాలని సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో గురువారం గ్రామ, వార్డు సభలకు శ్రీకారం చుట్టారు. జిల్లాలోని మోపాల్ మండలం న్యాల్ కల్ లో గ్రామ సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు వివరించడంతో పాటు, ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియకు సహకరించడం, పంటల మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాల పెంపుదల, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున, తదనుగుణంగా అనుకూలమైన పంటలను ఎంచుకోవాలని రైతులకు హితవు పలికారు. పంట మార్పిడి విధానాలను అవలంభించాలని, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను పాటిస్తూ నాణ్యమైన ఎరువులు, విత్తనాలను వినియోగించాలని సూచించారు. ఎక్కడైనా నాసిరకం, నకిలీ ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. తనిఖీల కోసం పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. కాగా, మోతాదుకు మించి ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడవద్దని, పర్యావరణానికి హాని చేకూర్చే విధంగా వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని రైతులకు సూచించారు. దీనివల్ల కాలుష్యం వ్యాపిస్తూ భావి తరాలకు కూడా నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా చేయడం చట్టరీత్యా నేరమని, బాధ్యులకు రూ. 5వేలు మొదలుకుని రూ. 25వేల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉంటాయని సూచించారు. పర్యావరణ సమతుల్యత, పచ్చదనాన్ని పెంపొందించేందుకు గాను విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పారదర్శకమైన ఓటరు జాబితా కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు సహకరించాలని కలెక్టర్ కోరారు. జన గణన నిమిత్తం ఇంటికి వచ్చే బీ.ఎల్.ఓలకు తగిన వివరాలు అందించాలని సూచించారు. చెరువుల శిఖం భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, కబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పన్నులను సకాలంలో చెల్లిస్తూ, గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ, నేరాలు జరిగిన సందర్భాలలో నిందితుల ఆచూకి తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాలు, దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సమాయత్తంగా ఉంటుందని తెలిపారు. గ్రామ సభలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, నిజామాబాద్ ఏ.సీ.పీ ప్రకాష్, డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు నాయక్, తహసిల్దార్ రేఖ, మండల వ్యవసాయ అధికారి జాదవ్ హీరా, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంటల మార్పిడి పై రైతులు దృష్టి సారించాలి ఫామాయిల్ తోటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి నియోజకవర్గంలో 98 శాతం వడ్ల కొనుగోలు పూర్తి

అన్ని మండలాల్లో పంటల నిల్వలకు గోదాముల నిర్మాణం

రైతులకు మేలు జరగవద్దన్నదే ప్రతిపక్షాల అంతరంగం

తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 04 (లోకల్ గైడ్ తెలంగాణ)ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 2,3,4,5 వార్డుల గ్రామసభలు స్థానిక ఆర్యవైశ్య భవన్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రైతులు ఎప్పటికీ ఒకే పంటపై ఆధారపడవద్దని కోరారు. పంటల మార్పిడి చేస్తే భూసారం పెరుగుతుందన్నారు. ఇందులో భాగంగా లాభసాటిగా ఉండే పామాయిల్ తోటలు పెంచాలని రైతులకు పిలుపునిచ్చారు. లేదా ఆరుతడి, వాణిజ్య పంటలు వేయాలని సూచించారు. తన మూడు ఎకరాల పొలంలోనూ పామాయిల్ తోట సాగు చేయనున్నట్టు చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 98 శాతం వడ్ల కొనుగోలు పూర్తి చేసినట్టు చెప్పారు. పంటల నిల్వలకు 1.70 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణం ఇప్పటికే ఎలిగేడు మండలంలో ప్రారంభించినట్టు చెప్పారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గోదాములను నిర్మించనున్నట్లు తెలిపారు. రైతులు ఇబ్బందులు పడితే రాజకీయంగా తాము సొమ్ము చేసుకోవాలని ప్రతిపక్షాల ఆరాటంగా కనబడుతున్నదని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు మేలు జరిగితే ఓర్వలేక పోతున్నారని చెప్పారు. గతంలో బస్తాకు 10 కిలోల చొప్పున వడ్ల కటింగ్ లు పెట్టి వారిని నిలువునా ముంచిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో పెద్దపల్లి ఆసుపత్రి రాష్ట్రంలోని మంచి గుర్తింపు పొందిందని, ఇటీవల ఈ ఆసుపత్రి 6 అవార్డులను పొంది ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రమేష్, డిఏఓ, తహసిల్దార్, ఏవో, ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త, పీహెచ్సీ వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎన్పీడీసీఎల్ ఏఈ, మెప్మా రిసోర్స్ పర్సన్స్, సిబ్బంది, మహిళలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల శాఖల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళసోదరిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన సీఎంసీ కమిషనర్

-మాన్సూన్ సన్నద్ధత, ఆక్రమణల తొలగింపు, రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం




సైబరాబాద్, జూన్ 4 ( లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో కమిషనర్ జోనల్ కమిషనర్లు, చీఫ్ సిటీ ప్లానర్, సిటీ ప్లానర్లు, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలో అమలవుతున్న పట్టణాభివృద్ధి కార్యక్రమాలు, పౌర సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించారు. సమావేశంలో లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిష్కారం, భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తులు, టీడీఆర్ దరఖాస్తులు, పెండింగ్ కోర్టు కేసులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, ఆక్రమణల తొలగింపు చర్యలు, అలాగే రహదారుల విస్తరణకు సంబంధించిన భూసేకరణ అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మాన్సూన్ సన్నద్ధత చర్యలపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్, శిథిలావస్థలో ఉన్న భవనాలు, సెల్లార్ తవ్వకాలు, అనధికారిక హోర్డింగ్‌లను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులలో పరిష్కరించాలని, ప్రాధాన్యతా పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తూ సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించాలని అధికారులకు సూచించారు. రహదారుల విస్తరణ, ఆక్రమణల తొలగింపు కార్యక్రమాల పురోగతిని సమీక్షించిన కమిషనర్, సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేసి అడ్డంకులను అధిగమిస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. సమర్థవంతమైన పట్టణ పాలనకు సమగ్ర ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ, శాఖల మధ్య సమన్వయం కీలకమని పేర్కొన్న కమిషనర్, ప్రజా కేంద్రిత పాలన ద్వారా మెరుగైన పౌర సేవలు అందించడం, పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచడం పట్ల కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయులకు పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి...

ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 4. (లోకల్ గైడ్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పి ఆర్ సి వెంటనే ప్రకటించాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ డిమాండ్ చేశారు.పి ఆర్ సి కమీషన్ వేసి 3 సంవత్సరాలు కావొస్తున్న ఇంతవరకు ఉద్యోగులకు వేతన సవరణ చేయకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు.ఉద్యోగ, ఉపాధ్యాయులు కలిసి వేతన సవరణ సాధించు కోవాలని పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్లకు అడ్డంకిగా ఉన్న జి ఓ నెం.2 ను సవరించటంతో పాటు, ఎస్సీఎస్టీ ఉపాధ్యాయుల ఉన్నత చదువులకు అడ్డంకిగా ఉన్న మెమో నెం.26559 ను రద్దు పర్చాలని డిమాండ్ చేశారు.సంఘం రాష్ట్ర ప్రధాన సలహాదారులు బండారు రవి వర్ధన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేయాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా శ్రీ ఎర్ర రఘు (స్కూల్ అసిస్టెంట్) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీ బొడ్డు కృష్ణయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పానుగంటి యాదగిరి, శ్రీ వస్కుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ నాగటి వెంకటేష్,జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ గంటెపాక స్వామి,జిల్లా కోశాధికారి గూడెపు పరుశ రాములు,జిల్లా నాయకులు శ్రీ నల్ల స్వామి,శ్రీ నరాల కృష్ణ,నల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలుకే



హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్04(లోకల్ గైడ్ న్యూస్):వ్యాపారస్తులు ఎవరైనా పాఠశాల, కళాశాల, ఇతర విద్యా సంస్థల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలు జీవితం తప్పదని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. మరి కొన్ని రోజుల్లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు రీఓపెనింగ్కు సిద్ధమవుతున్నాయి. అయితే, స్కూళ్లు, కాలేజీల పరిసరాల్లోని పాన్ షాపులు, ఇతర దుకాణాలు స్టూడెంట్లను చెడు అలవాట్ల వైపు మళ్లిస్తున్నాయనే ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. గుట్కా, సిగరెట్లు తదితర పోగాకు ఉత్పత్తులను విక్రయించడం ద్వారా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడే ప్రమాదం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల వమేరకు వరంగల్ కమిషనరేట్ పరిధిలో 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహి స్తున్నారు. మైనర్లు, స్కూల్ స్టూడెంట్లకు గుట్కా, సిగరెట్లు వంటి పోగాకు ఉత్పత్తులు అమ్మకుండా విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులు, ఇతర దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి స్కూళ్లు, కాలేజీల పరిసరాలను టొబాకో ఫ్రీ జోన్లుగా మార్చేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకొనేందుకు సిద్ధమాయ్యారు.ఇందులో భాగం విద్యా సంస్థ పరిసరాల్లో పోగాకు ఉత్పత్తులను నిషేధమని తెలియజేస్తూ రూపొందించిన గోడ పత్రికను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు అలవాట్లకు బానిసలుగా మారకుండా చేపడుతున్న చర్యల్లో భాగంగా విద్యా సంస్థ పరిసరాల్లో పోగాకు విక్రయాలు నిషేదించబడ్డాయని. ఎవరైనా విద్యా సంస్థల వద్ద విక్రయాలపాల్పడితే సిగిరెట్ అండ్ ఆదర్ టాబాకో ప్రొడక్ట్స్ - 2003 యాక్ట్ క్రింద చర్యలు తీసుకోబడుతాయని, అలాగే మైనర్లకు కూడా పోగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జస్టిస్ జువైనల్ యాక్ట్ 2015 యాక్ట్ 77 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఎవరైన విద్యా సంస్థల వద్ద పోగాకు ఉత్పత్తులను విక్రయిస్తే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సి సి ఆర్ బి ఏసీపీ దేవిడ్ రాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సుజాత, ఏ. ఎస్. ఐ రాజేందర్ ప్రసాద్ పాల్గొన్నారు

## గ్రామసభలో రైతు రిజిస్ట్రీపై అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): మొయినాబాద్ మండలంలోని గ్రామసభ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి పాల్గొని రైతు రిజిస్ట్రేషన్ ఫార్మర్ ఐడీ నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, పెట్టుబడి సహాయం ఇతర వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలు సకాలంలో అందాలంటే రైతు రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఒక గుంట భూమి ఉన్న రైతు కూడా రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ఫార్మర్ ఐడీ పొందాలని సూచించారు.గ్రామాల్లో ఇంకా రైతు రిజిస్ట్రీ నమోదు చేయించుకోని రైతులను గుర్తించి, నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులందరికీ ఈ కార్యక్రమం ప్రయోజనాలు చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వాతావరణానికి అనుకూలమైన పంటలను సాగు చేయాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనల మేరకు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు."రైతు రిజిస్ట్రీ నమోదు ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి పారదర్శకంగా, వేగవంతంగా అందుతుంది. ప్రతి అర్హ రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి" అని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ కిషన్‌రావు, తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి అనూరాధ, మండల పంచాయతీ అధికారి, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ శ్రీమతి తలారి లక్ష్మి, ఉప సర్పంచ్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఇతర గ్రామ కార్యదర్శులు, వార్డు సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం.. ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ,ప్రజలో:చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు.. రైతులు అధైర్య పడొద్దు ప్రతి గింజను కొనుగోలు చేస్తాం



తొగుట (లోకల్ గైడ్) జూన్ 4: దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం తొగుట మండలంలో పలు అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మొదట కాన్గల్ గ్రామంలో మహ్మద్ సమీరా బషీర్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందించి గుడిసెలులేని నియోజకవర్గంగా దుబ్బాకను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం తుక్కాపూర్ గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హమాలీల కొరత లేకుండా చూడాలని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు కట్టుబడి ఉందని రైతులకు భరోసా కల్పించారు.తదుపరి తొగుట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏఎంసీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్)తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వడ్లు, మక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటల కొనుగోలు ప్రక్రియపై సమీక్షించి, వర్షాల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన గోనె సంచులు, ఇతర వసతులు అందుబాటులో ఉంచి ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కం స్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## కర్ణంగూడను జిల్లాకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి -- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక గ్రామసభలో కలెక్టర్ పిలుపు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం మండలం కర్ణంగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, వ్యవసాయం, పారిశుద్ధ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, ఓటరు జాబితా పునర్విమర్శ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితులు ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి సాగుపై జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.వర్షాకాలంలో నీటి కాలుష్యం, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి కుటుంబం ఆరోగ్య రక్షణకు సహకరించాలని కోరారు.వర్షాలు ప్రారంభమైన వెంటనే గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించిన కలెక్టర్, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా తిరిగి వినియోగించవచ్చని తెలిపారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు చెత్త సేకరణ డబ్బాలను అందజేస్తామని, వాటిని సక్రమంగా వినియోగించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని కోరారు. నెల రోజుల తర్వాత గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ పరిస్థితిని పరిశీలిస్తామని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగించి సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తోందని అధికారులు వివరించారు. యూరియా, డీఏపీ తదితర ఎరువులను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా మాత్రమే అందజేయనున్నట్లు తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు యాప్‌ను అనుసంధానం చేసినందున రైతులు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే ఎరువుల కేటాయింపులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమంలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.కర్ణంగూడ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభానికి గ్రామస్థులు ముందుకు రావాలిగ్రామంలో మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామస్థులు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. చిన్నారులను దూర ప్రాంతాలకు పంపకుండా గ్రామంలోనే విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా కుటుంబ పోషకులు ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు భద్రతా నిబంధనలు పాటించేలా చూసుకోవాలని కోరారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే వెంటనే డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల రెడ్డి, ఉపసర్పంచ్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెళ్లలోని మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్,మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని



హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదేళ్లలోని మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ ద్వారా నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాలు, శిక్షణకు సంబంధించిన మెటీరియల్, సెంటర్ లోని వివిధ శిక్షణ విభాగాలను పరిశీలించారు. సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్ శిక్షణ కేంద్రం వివరాలను తెలుసుకున్నారు, డిఆర్డిఓ మేన శ్రీను, అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మహిళలకు ఉపయోగపడే విధంగా వారం రోజుల్లో శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మండల సమైక్య కార్యాలయం కోసం శంకుస్థాపన చేసిన భూమి వివరాలను తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రవి యాదవ్, అడిషనల్ డిఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో కల్పన, డీపీఎం రాజేంద్రప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

### డ్రగ్స్ నేర రహిత సమాజానికి ప్రజల సహకారం అవసరం...

డీసీపీ మంచిర్యాల ఎ భాస్కర్...





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ లు హాజరై ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతు గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత ఆరోగ్యం,భవిష్యత్తు,విద్య,ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు.మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు కుటుంబానికి,సమాజానికి భారంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఆన్‌లైన్ మోసాలు,ఓటీపీ మోసాలు,నకిలీ పెట్టుబడి పథకాలు,సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాలు,ఫేక్ లింకులు,డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బ్యాంకు ఖాతా వివరాలు,ఓటీపీలు,పాస్‌వర్డు ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోను పంచుకోవద్దని హెచ్చరించారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే1930హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటు,మహిళలు,బాలికలు ఎలాంటి వేధింపులు,గృహ హింస,సైబర్ వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు.మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న ప్రత్యేక చర్యలు,అందుబాటులో ఉన్న సేవల గురించి వివరించారు.మాదక ద్రవ్యాల విక్రయం,రవాణా,వినియోగం,సైబర్ మోసాలు,మహిళలపై జరిగే నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.డ్రగ్స్,నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని,ప్రజల సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి,మున్సిపల్ కమిషనర్ రమేష్,స్థానిక ప్రజాప్రతినిధులు,సంఘాల ప్రతినిధులు,కాలనీ వాసులు,యువత,మహిళలు,కమ్యూనిటీ సభ్యులు,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్డుదారులు

### తప్పనిసరిగా పనులకు హాజరు కావాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



మంగపేట, జూన్ 4 (లోకల్ గైడ్ న్యూస్):ఉపాధి హామీ పథకం కింద కార్డులు పొందిన వారంతా తప్పనిసరిగా వంద రోజుల పనులకు హాజరు కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు. గురువారం మంగపేట మండల కేంద్రంలోని ఉమ్మన్నకుంట చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీలకు చల్లని మజ్జిగ అందజేసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు కార్డుదారులు అధిక సంఖ్యలో హాజరైతే కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామాల అభివృద్ధికి మరింత నిధులు లభిస్తాయని తెలిపారు. ఆ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, పక్క కాలువలు, అనుసంధాన రహదారులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టవచ్చని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగవంతం అవుతాయని చెప్పారు. కూలీలు ప్రతిరోజూ పనులకు హాజరై గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, పెద్ది నరసింహారావు, భగవాన్ రెడ్డి, మల్లయ్య, మహబూబ్ ఖాన్, మండవ రామకృష్ణులు తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే నల్లగొండ డివిజన్ కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడు గా వంగాల శ్రీనివాసరెడ్డి



నలగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి జూన్ 4 .(లోకల్ గైడ్).జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యూ జే (ఐజెయు) జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్షుడు, గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి పులిమామిడి మహేందర్రెడ్డి, ల సమక్షంలో నల్లగొండ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లగొండ డివిజన్ టీయూడబ్ల్యూజే అధ్యక్షుడిగా వంగాల శ్రీనివాస్ రెడ్డి (సాక్షి), కత్తుల యాదగిరి (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా ఉయ్యాల లింగయ్య (ఆంధ్రప్రభ), చింత యాదగిరి (లోకల్ గైడ్ తెలంగాణ), తల్లమల దశరథ (ప్రజాపక్షం) సహాయ కార్యదర్శులుగా సయ్యద్ (మనం), కట్ట సుధాకర్ (ఈనాడు), కోశాధికారిగా సోమచంద్రశేఖర్ (మనసాక్షి), ల తో పాటు మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఏ...

## బాల్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### ప్రత్యేక అధికారి వెంకటనారాయణ



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ :ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా కన్నాయిగూడెం మండలంలోని చింతగూడెం గ్రామపంచాయతీలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన బాల్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని అన్నారు. గ్రామంలో పోషకాహార లోపంతో బాధపడే చిన్నారులు లేకుండా అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన కార్యాచరణను విజయవంతంగా అమలు చేయాలని గ్రామస్థాయి అధికారులకు సూచించారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు బి. పుష్పవతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాలను నివారించవచ్చని తెలిపారు. గ్రామాల్లో వయస్సుకు తగిన ఎత్తు, బరువు లేని చిన్నారులను తీవ్ర పోషకాహార లోపం (ఎస్ఏఎం), మధ్యస్థ పోషకాహార లోపం (ఎంఏఎం) ఉన్న పిల్లలుగా గుర్తిస్తున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ పర్యవేక్షణ కమిటీలు పౌష్టికాహారం నాణ్యత, పారదర్శక పంపిణీ, కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తున్నాయని చెప్పారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలని, మహిళలకు సమస్యలు ఎదురైతే 181 సహాయవాణికి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చింతగూడెం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు 2.5 కిలోల బాలామృతం ప్యాకెట్లు, 16 గుడ్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ అల్లెం అనిత మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో చింతగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, గ్రామ ఆరోగ్య, పారిశుధ్య మరియు పోషణ కమిటీ, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ పేరుతో

### సైబర్ మోసాలు.. మీటర్ అప్‌డేట్ పేరుతో ఖాతాలు ఖాళీ

ఏపీకే ఫైళ్లు, క్విక్ సపోర్ట్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి..డీసీపీ టి.సాయి మనోహర్




సైబరాబాద్, జూన్ 4:(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) అధికారులమని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నట్లు సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి. సాయి మనోహర్ తెలిపారు. బాధితులకు వాట్సాప్ సందేశాలు, ఎస్ఎంఎస్‌లు, ఫోన్ కాల్స్ చేసి “మీ నీటి బిల్లు అప్‌డేట్ కాలేదు”, “సీఏఎన్ నంబర్ ధృవీకరణ పెండింగ్‌లో ఉంది” “నీటి కనెక్షన్ నిలిపివేయబడుతుంది” అంటూ భయపెట్టి ఏపీకే ఫైళ్లు లేదా క్విక్ సపోర్ట్ వంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేయిస్తున్నారని చెప్పారు. కొన్నిసార్లు రూ.10, రూ.13 లేదా రూ.20 మాత్రమే చెల్లించాలని చెప్పి ఉచ్చులోకి దింపుతున్నారని పేర్కొన్నారు. ఈ యాప్‌లు అధికారిక హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ యాప్‌లు కావని, సైబర్ నేరగాళ్లు రూపొందించిన మాల్వేర్ లేదా రిమోట్ యాక్సెస్ సాధనాలని తెలిపారు. వీటి ద్వారా ఓటీపీలు, ఎస్ఎంఎస్‌లు, బ్యాంకింగ్, యూపీఐ, క్రెడిట్ కార్డు వివరాలను సేకరించి బాధితుల ఖాతాల నుంచి భారీ మొత్తాలు కాజేస్తున్నారని హెచ్చరించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ పేరుతో వచ్చే సందేశాలు, కాల్స్‌ను వెంటనే నమ్మవద్దని, ఏపీకే ఫైళ్లు, క్విక్ సపోర్ట్, ఎనీడెస్క్ వంటి యాప్‌లను అపరిచితుల సూచన మేరకు ఇన్‌స్టాల్ చేయవద్దని సూచించారు. ఓటీపీ, సీవీవీ, యూపీఐ పిన్, బ్యాంక్ పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పవద్దన్నారు. మోసానికి గురైతే వెంటనే ఇంటర్నెట్ కనెక్షన్ నిలిపివేసి, అనుమానాస్పద యాప్‌లను తొలగించి, బ్యాంక్ ఖాతాలు, యూపీఐ సేవలను బ్లాక్ చేయించాలని సూచించారు. అలాగే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదుల పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో

### భాగంగా గ్రామ సభల నిర్వహణ

గ్రామ ప్రజల సమస్యలు, వినతులు స్వీకరించిన అధికారులు



ములుగు జిల్లా, వెంకటాపురం, జూన్ 4 (లోకల్ గైడ్ న్యూస్):ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బర్లగూడెం, బెస్తగూడెం, నూగూరు, బీసీ మర్రిగూడెం గ్రామపంచాయతీలలో గురువారం ఆయా సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గత 99 రోజులుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికను శాఖల వారీగా ప్రజలకు వివరించారు. అలాగే గ్రామ ప్రజల నుంచి వివిధ సమస్యలు, వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రజల అభిప్రాయాలను అధికారులు సేకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బొగ్గ నారాయణ, తహసీల్దార్ వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, వ్యవసాయ అధికారి నవీన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు ఇండ్ల శ్రీను, రాజేశ్వరి, భీమేశ్వరి, ఆదిలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

## జీర్ణవ్యవస్థ, కాలేయ వ్యాధులకు ఆధునిక చికిత్స

### ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ వైద్యులు....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్04(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ,యశోద ఆసుపత్రుల గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ బృందం జీర్ణవ్యవస్థ, కాలేయం, ప్యాంక్రియాస్, పిత్తనాళాలకు సంబంధించిన వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో అత్యాధునిక సేవలను అందిస్తోందని గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఎండోస్కోపీ, ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్, ఈఆర్సిపి వంటి సాంకేతికతలతో పాటు థర్డ్-స్పేస్ ఎండోస్కోపీతో ప్రారంభ దశలో జీర్ణాశయ క్యాన్సర్లు, ప్రీ-క్యాన్సర్ గడ్డలను గుర్తించి శస్త్ర చికిత్స అవసరం లేకుండా ఎండోస్కోపిక్ సబ్‌మ్యూకోసల్ డిసెక్షన్ ద్వారా తొలగించే సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మింగుడుకు సంబంధించిన వ్యాధులకు (అకలేసియా) పెరొరల్ ఎండోస్కోపిక్ మయోటమీ, జిఈఆర్డి చికిత్సకు ఆంటీ-రిఫ్లక్స్ మ్యూకోసెక్టమీ వంటి అధునాతన ఎండోస్కోపిక్ విధానాలు విజయవంతంగా నిర్వహించ బడుతున్నాయని, సాధారణ ఎండోస్కోపీతో చేరుకోలేని చిన్న పేగు వ్యాధుల నిర్ధారణ కోసం క్యాప్సూల్ ఎండోస్కోపీ, అలాగే చిన్న పేగులో రక్తస్రావం, పాలిప్స్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నిర్ధారణ, చికిత్స కోసం బెలూన్ ఎంటెరోస్కోపీ సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కాలేయ వైఫల్యంతో ప్రాణాపాయ పరిస్థితుల నిర్వహణలో ప్లాస్మా ఎక్స్చేంజ్, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి ప్రాణరక్షక చికిత్సలను అందిస్తోందని వెల్లడించారు. పునరావృతమయ్యే, మందులకు లొంగని క్లోస్ట్రిడియోయిడ్స్ డిఫిసైల్ ఇన్‌ఫెక్షన్ చికిత్స కోసం ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అత్యాధునిక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయని, ఫ్యాటీ లివర్, సిరోసిస్, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్, జీర్ణాశయ రక్తస్రావం, ప్యాంక్రియాటిక్, బిలియరీ వ్యాధుల నిర్వహణలో విశేష అనుభవాన్ని కలిగి ఉందని, అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యులు, బహుళ విభాగాల సమన్వయం, రోగి-కేంద్రీకృత సేవలతో యశోద ప్రపంచ స్థాయి వైద్యసేవలను అందిస్తోందని వివరించారు. ఈ విలేఖరుల సమావేశంలో మేనేజర్లు నరేష్, రాజ్ కుమార్, స్వరాజ్ పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామానికి చెందిన'




లోకల్ గైడ్' ఖమ్మం' గునిగంటి సత్యనారాయణ కు సిఎం రిలీఫ్ (జవీ=ఖీ) ఫండ్ చెక్కునుమంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారిఆదేశాల మేరకు ఉమ్మడి క్యాంప్ కార్యలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి గారిసూచనలతో ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రంచేతుల మీదుగా 33000/- చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పొంగులేటి అనుచరులు రమేష్ గునిగంటికుసుమ రాజా, మార్కం వెంకటేష్,

## ఎచ్ సి ఎ ఆధ్వర్యంలో జరిగే

### మ్యాచ్ లో జిల్లా జట్టు సత్తా చాటాలి

నాగురావు నామాజీ



నారాయణపేట జూన్ 4:జిల్లా క్రికెట్ జట్టు ఎచ్ సి ఎ ఆధ్వర్యంలో జరిగే వన్డే క్రికెట్ మ్యాచ్ లో సత్తా చాటి పేరు తీసుకురావాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.గురువారం ఎం డి డి ఎ అధ్వర్యంలో క్రికెట్ సమ్మర్ కోచింగ్ లో భాగంగా నారాయణపేట,జడ్చర్ల అండర్ 16 జట్ల మధ్య నారాయణపేట జిల్లా కేంద్ర లోని బాలాజీ ఐ టి ఐ కాలేజీ మైదానంలో పోటీ జరిగింది.ఈ పోటీని నాగురావు నామాజీ ప్రారంబించారు.ఈ సందర్భంగా నారాయణపేట జట్టుపై జడ్చర్ల జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు ఎచ్ సి ఎ ఆధ్వర్యంలో జరిగే ఉమ్మడి పాలమూరు జట్టు అసమాన ప్రతిభ చూపి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమ్మర్ కోచ్ ఇంఛార్జి రమణ, కోచ్ లు అజయ్,సురేష్,ప్రవీణ్,రవి కుమార్,చెన్నారెడ్డి,జనార్ధన్,మహబూబ్ నగర్ కోచ్ లు పాల్గొన్నారు.


## తెలంగాణలో బీసీలకు

### రాజకీయ న్యాయం చేయాలి..

### ఈటల రాజేందర్‌కు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి

-బీసీ సమాజం ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఈటల రాజేందర్‌కు అవకాశం కల్పించాలి

-కురుమూర్తి, సందుల కిష్టయ్య ముదిరాజ్ లు



హైదరాబాద్, జూన్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్ర్యం అనంతరం ఇప్పటి వరకు బీసీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు ముఖ్యమంత్రి పదవి దక్కలేదని, బీసీ వర్గాలకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని ముదిరాజ్ సామాజిక వర్గ నాయకులు పేర్కొన్నారు. తెలంగాణలో గణనీయమైన జనాభా కలిగిన బీసీ వర్గాలు రాష్ట్ర అభివృద్ధి, సామాజిక పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అత్యున్నత రాజకీయ పదవుల విషయంలో తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజలలో విశేష ఆదరణ పొందుతున్న సీనియర్ నాయకుడు ఈటెల రాజేందర్ కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కేంద్ర నాయకత్వాన్ని కోరారు. బీసీ వర్గాల ఆశయాలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తున్న ఈటల రాజేందర్‌కు కేంద్ర మంత్రి పదవి ఇవ్వడం ద్వారా తెలంగాణలో బీసీ సమాజానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. అలాంటి నిర్ణయం బీసీ వర్గాలలో సానుకూల ప్రభావాన్ని చూపడంతో పాటు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కూడా దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ వర్గాల అభివృద్ధి, రాజకీయ సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, సామాజిక న్యాయం దిశగా ముందడుగు వేయాలని కోరారు. ఈ మేరకు ముదిరాజ్ సామాజిక వర్గ నాయకులు కురుమూర్తి ముదిరాజ్, సందుల కిష్టయ్య ముదిరాజ్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

### ప్రజల కోసమే ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు

## జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



ప్రజల కోసమే ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక సభలలో భాగంగా గురువారం చెన్నూరు మున్సిపల్ పరిధిలో చేపట్టిన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్,మండల పంచాయతీ అధికారి అజ్మత్,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులతో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.మండలంలోని అక్కపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఘన వ్యర్థాల నిర్వహణపై గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని,ఇంటి వద్దనే వ్యర్థాలను పొడి,తడి,శానిటరీ,ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన గ్రామ వాతావరణాన్ని నెలకొల్పవచ్చని వివరించారు.వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ,పునర్వినియోగం,కంపోస్టింగ్ విధానాలపై సూచనలు చేశారు.స్వచ్ఛ గ్రామ్ సురక్షిత జలవాయు కార్యక్రమం లక్ష్యాలు,పర్యావరణ పరిరక్షణ,వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు కోసం గ్రామస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వివరించారు.జల సంరక్షణ మన సంరక్షణ కార్యక్రమం కింద నీటి వనరుల పరిరక్షణ,వర్షపు నీటి నిల్వ,భూగర్భ జలాల సంరక్షణ,నీటి వినియోగంలో పొదుపు చర్యల ప్రాముఖ్యత,రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలు,పట్టణాలు వర్షాకాల సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారించాలని,కాలువల శుభ్రత,నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని,దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు.రైతులు సాంప్రదాయ పంటలతో పాటు పంటల వైవిధ్యీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని,నీటి లభ్యత,మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు,సేంద్రియ వ్యవసాయం,ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,లభించే ప్రయోజనాలు వివరించి అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.99రోజుల ప్రజాపాలన ప్రజా ప్రణాళిక వారాంత కార్యక్రమాల లక్ష్యాలు,గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం,ప్రణాళికాబద్ధ అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు.చల్లాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన పరిసరాలలో నిర్మించవలసిన భూగర్భ మరుగుదొడ్ల పనులకు సంబంధించి మార్కింగ్‌లు పూర్తి చేయించి పనులు ప్రారంభించి పనులను వేగవంతం చేయాలని సర్పంచ్,సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 6,8వార్డుల ప్రత్యేక వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ,చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ,వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్,సిఐ,వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,నీటి వృథాను నివారించడం,పర్యావరణ పరిరక్షణ,ప్రజా ఆరోగ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు.రహదారి భద్రత,ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత,ఓటరు జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఏఈఓలు,పోలీసు శాఖ సిబ్బంది,విద్యుత్ శాఖ అధికారులు,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,మున్సిపల్ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1,2,15వ వార్డుల్లో నిర్వహించిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమాల్లో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ప్రజల నుంచి వినతులు,సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా,సకాలంలో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.అలాగే వార్డుల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన,పెండింగ్ పనుల పూర్తి విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రతి వినతిని పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్,వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత,1వ వార్డు కౌన్సిలర్ కౌడగాని సాంబయ్య,2వ వార్డు కౌన్సిలర్ పుల్లూరి తిరుమల,15వ వార్డు కౌన్సిలర్ అర్నె సంధ్యారాణి,సంబంధిత శాఖల అధికారులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### ప్రీ ప్రైమరీ పాఠశాల లో ఇన్స్ట్రక్టర్ ఆయాల పోస్టులకు దరఖాస్తులు

## జిల్లా విద్య అధికారి మహ్మద్ అబ్దుల్ ఘణి



లోకల్ గైడ్, వికారాబాద్ :2026-27 విద్యా సంవత్సరానికి గాను వికారాబాద్ జిల్లాకు 101 పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరు కాబడినవి ఇట్టి పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 101 ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పనిచేయడానికి ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులను భర్తీ చేయడానికి దరఖాస్తులను కోరడమైనది. ఇన్స్ట్రక్టర్ కు ఇంటర్మీడియట్ తో పాటుగా డీఎడ్ కానీ ఈసీఈ సర్టిఫికెట్ కలిగిన వారికి ప్రాధాన్యతను ఇస్తారు. అదేవిధంగా ఆయా పోస్టుకు ఏడవ తరగతి పాసై ఉండాలి. ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా ఇద్దరు కూడా ప్రీ ప్రైమరీ పాఠశాల ఉన్నటువంటి గ్రామానికి చెందిన వారై ఉండాలి దీనికి సంబంధించిన నివాస ధ్రువీకరణ పత్రం సంబంధిత మండల తాసిల్దారు గారు ఇచ్చినటువంటి నివాస ధ్రువీకరణ పత్రం అప్లికేషన్ తో పాటుగా సమర్పించాలి. అప్లికేషన్ పైన అభ్యర్థి ఫోటోను అతికించాలి. ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పనిచేయడానికి స్త్రీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థుల వయస్సు 18 ఏళ్ల నుండి 44 ఏళ్ళ వారై ఉండాలి. దరఖాస్తులను ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి లేదా మండల విద్యాధికారికి సమర్పించాలి. దరఖాస్తులు తేదీ 05. 06. 2026 నుండి 10.06.2026 వరకు సమర్పించాలి. పూర్తి వివరాలకు ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు మండల విద్యాధికారులను సంప్రదించగలరు.

## 46మందితో రాష్ట్ర జిల్లా కమిటీల ప్రకటన



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ది అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో గతంలో తొలి విడతగా 69మంది సభ్యులతో కమిటీని ప్రకటించగా,నేడు 2వ విడతగా 46మంది సభ్యులతో రాష్ట్ర మరియు జిల్లా కమిటీలను ప్రకటించారు.విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం బలోపేతం,జాతి అభివృద్ధి సామాజిక ఐక్యత లక్ష్యంగా ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.నీతి,నిజాయితీ,నిబద్ధత,సేవా తత్వం కలిగిన వ్యక్తులను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు .సమాజాభివృద్ధి కోసం స్వచ్ఛందంగా సేవలందిస్తున్న యువత, మహిళలు,మేధావులు అనుభవజ్ఞులకు కమిటీలో ప్రాధాన్యం కల్పించినట్లు వివరించారు.రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేసి,విశ్వకర్మ సమాజ హక్కులు,అభివృద్ధి,విద్య,ఉపాధి అవకాశాలు,సామాజిక ఐక్యత కోసం కృషి చేస్తామని తెలిపారు.నూతనంగా ఎన్నుకోబడ్డ రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియపరిచారు.

### ప్రజల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

# జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో ప్రభుత్వం చేపట్టిన గ్రామ,డివిజన్,వార్డు సభలలో భాగంగా గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి వెంకట్ రెడ్డి,మండల విద్యాధికారి తిరుపతి,సర్పంచ్ రామ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రజాపాలన ప్రగతి ప్రణాళి 99రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం ఈనెల 4,6,8,10లలో ప్రత్యేక సభలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.ఈసారి వర్షం తక్కువగా ఉన్నందున తదనుగుణంగా సాగు చేయగల పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని,ఆ దిశగా వ్యవసాయ,విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.యూరియా పంపిణీకి సంబంధించి యాప్ లో నమోదు చేయబడిన రైతులు,పంట,సాగు వివరాలకు అనుగుణంగా విడతల వారీగా యూరియా అందించనున్నట్లు తెలిపారు.ఒకే రకమైన పంట సాగు చేయడం వలన భూసారం తగ్గుతుందని,ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని,నానో యూరియా,డిఎపి,ప్రభుత్వం చేవీకరించబడిన విత్తనాలను మాత్రమే రైతులు వినియోగించాలని తెలిపారు.భూమి రకాన్ని బట్టి దాదాపు పత్తి పంట ఎకరానికి14నుండి15క్వింటాళ్ల దిగుబడి వస్తుందని,రైతులకు మద్దతు ధర అందించనున్నట్లు తెలిపారు.చిన్న,సన్న కారు రైతులు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటల సాగుపై దృష్టి సారించాలని,పంట సాగుకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని,ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధి పొందాలని తెలిపారు.పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదని,ఇలాగే కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని తెలిపారు.ప్రతిరోజు తడి,పొడి చెత్తను సేకరించాలని,ఉపయోగపడే వ్యర్థాల ద్వారా కంపోస్టు చేసి రైతులకు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం,జనగణన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.సమగ్ర సవరణ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని,ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.జన గణన ప్రక్రియలో వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించనున్నట్లు తెలిపారు.జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్,మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని,ఈ విద్యా సంవత్సరం వార్షిక ఫలితాలలో దాదాపు 98శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ఈ వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు కార్యాచరణతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.వైద్యం,విద్య,మహిళా రక్షణ,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల తహసీల్దార్ల దృష్టికి తీసుకురావచ్చని,టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు.



## సిసిసి నస్పూర్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నిర్మూలన,నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గురువారం సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని నస్పూర్ ప్రాంతంలో పలు దుకాణాలు,పాన్ షాపులు,టీ స్టాల్స్,యువత ఎక్కువగా గుమికూడే ప్రదేశాలు,ధూమపానం చేసే ప్రాంతాలు,ఇతర అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.మాదక ద్రవ్యాల రవాణా,విక్రయం,నిల్వ,వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ మాట్లాడుతు యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా నిరంతరం తనిఖీలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల రవాణా,విక్రయం,నిల్వ,వినియోగానికి పాల్పడే వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించి ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది,నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

### అంతర్రాష్ట్ర కరుడుగట్టిన దొంగ

## వికాస్ సింగ్ ను అరెస్ట్ చేసిన వికారాబాద్ జిల్లా పోలీలు

లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికంఠ నగర్ కాలనీలో గత నెల (01.05.2026న) రాత్రి సమయం లో ఒకరి ఇంట్లోకి చొరబడి ఒకటిన్నర తులాల బంగారు ఆభరణాలు, రూ. 2,10,000 నగదును అపహరించిన చోరీ కేసును పోలీసులు అత్యంత సమర్థవంతంగా ఛేదించారు. బాధితుల ఫిర్యాదు మేరకు వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకున్న వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య గారి ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ ఇన్స్పెక్టర్ రఘుకుమార్ ల నేతృత్వంలోని ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారం, మరియు నేరస్థుల కదలికలను సిసి కెమెరాల ఆదారాలను విశ్లేషిస్తూ లోతైన దర్యాప్తు చేపట్టిన పోలీసులు, చివరకు నేర స్థలంలో సేకరించిన సాంకేతిక సాక్ష్యాల ఆధారంగా ఈ చోరీకి పాల్పడిన ప్రధాన నిందితుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వికాస్ సింగ్ అలియాస్ తేజా సింగ్ గా గుర్తించారు.

## సినిమా స్టైల్లో దొంగతనాలు -
## దొంగసొమ్ముతో సేవా కార్యక్రమాలు - విలాసవంతమైన జీవితం



ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారంలోని పోచమ్మ బస్తీ,గాంధీనగర్ మరియు సూరారం(సాయిబాబా నగర్) పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న వికాస్ సింగ్, పైకి కూలీ పనులు చేస్తున్నట్లు నటిస్తూ రాత్రి వేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడేవాడు. గతంలో ఇతను దొంగతనం చేసిన ఏరియాలు అయిన నర్సాపూర్, మేడ్చల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని నేరాల్లో ఇతనే దొంగతనం పాల్పడినట్లు సాంకేతిక ఆదారాలు లభించాయి. దీనితో నిందితుడిపై గట్టి నిఘా పెట్టిన జిల్లా పోలీస్ అధికారులు, అర్ధరాత్రి సమయంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు నమ్మలేని నిజాలు వెల్లడించాడు. 16 ఏళ్ల మైనర్ వయసులోనే నేర జీవితాన్ని ప్రారంభించిన ఇతనిపై గతంలో సంగారెడ్డి, బొల్లారం పరిసర ప్రాంతాలలో సుమారు 34 రాత్రి వేళల దొంగతనం కేసులు ఉన్నాయి. 2018లో నాలుగు, 2021లో తొమ్మిది, 2022లో 21 కేసుల్లో సంగారెడ్డి పోలీసులు ఇతడిని అరెస్ట్ చేయగా, జైలు శిక్ష అనుభవించి 2024 జూన్ 26 నాడు జైలు నుండి విడుదలయ్యాడు. అయినప్పటికీ ఇతని ప్రవర్తనలో మార్పు రాకపోగా, తిరిగి వికారాబాద్ జిల్లా, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పరిధుల్లో మొత్తం 27 రాత్రి పూట దొంగతనాలకు పాల్పడి 157 తులాల బంగారం, 256 తులాల వెండి, రూ. 8,22,500 నగదును దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగతనం ద్వారా వచ్చిన డబ్బుతో నిందితుడు జల్సాలు చేయడమే కాకుండా, తన స్వగ్రామంలో ప్రజలకు 'హెల్పింగ్ హ్యాండ్'అనే ఎన్జీఓ పేరుతో డబ్బులు స్కూల్స్ లో బ్యాగులు,నోట్ బుక్ లు పంచుతూ, స్నేహితులను విహారయాత్రలకు చెన్నై, గోవా, విజయవాడ, విశాకపట్నం, బెంగళూర్, రాజస్తాన్ మరియు డెహ్రాడూన్ లకు తీసుకెళ్తూ స్థానికంగా తనపై ఎవరికీ అనుమానం రాకుండా ఒక రకమైన సామాజిక రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకున్నాడు.

**దొంగను ప్రోత్సహించిన బంగారం వ్యాపారుల ముఠా: దొంగిలించిన ఆభరణాలను తన స్వగ్రామ పరిసర ప్రాంతాలు అయిన కుర్వర్ మరియు గంజేరి క్రింద ఉన్న బంగారం షాప్ యజమానులకు అమ్మ ద్వారా అమ్మేవాడని విచారణలో తేలింది:**

1) శ్యామ్ మోహన్ (బాబా శాలిక్ రామ్, బంగారం షాప్ యజమాని) -- నివాసం: కుర్వర్, సుల్తాన్‌పూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ (యూపీ ).2) సూరజ్ మోహన్ (బాబా శాలిక్ రామ్,బంగారం షాప్ యజమాని) -- నివాసం: కుర్వర్, సుల్తాన్‌పూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ .3) అశోక్ సోని (అశోక్ సోని జెవెలర్స్ యజమాని) -- నివాసం: కుర్వర్, సుల్తాన్‌పూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ (యూపీ ).4 వికాస్ అగ్రహారి (వికాస్ జెవెలర్స్ స్టోర్--గంజేరి)-- నివాసం: భగ్వాన్ పూర్, సుల్తాన్‌పూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ (యూపీ ).మైనర్‌గా ఉన్నప్పుడు దొంగతనాలు చేసిన మాట వాస్తవమేనని, అయితే తర్వాత ఈ బంగారం షాప్ యజమానులు దొంగసొమ్ము ద్వారా ఎక్కువ లాభాలు గడించడం అలవాటు పడి, ఇతర రాష్ట్రాలలో దొంగతనాలు చేసి తమకు బంగారం అమ్మితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, తనను ప్రోత్సహించారని నిందితుడు ఒప్పుకున్నాడు. తన దగ్గర డబ్బులు లేకపోయినా ముందే డబ్బులు ఇచ్చి మరి నేరాలకు పురికొల్పేవారని, ఒకానొక దశలో తను దొంగతనాలు చేయడానికి భయపడితే, పైన పేర్కొన్న యజమానులందరూ తలా రూ. 10,000 చొప్పున మొత్తం 40,000 రూపాయాలు ఇచ్చి అక్రమంగా తుపాకి కొనడానికి కూడా ప్రోత్సహించారని, వారి ప్రోత్సాహం తోనే ఒక తుపాకి కొనడం జరిగింది అని నిందితుడు సంచలన నిజాలు వెల్లడించాడు. నిందితునిపై పాత 34 కేసులు, ఇప్పటి 27 కేసులు కలిపి మొత్తం 61 కేసులు నమోదయ్యాయని ఎస్పి గారు తెలిపారు.తేదీ 26.06.2024 నుండి ఇప్పటి వరకు చేసిన నేరాలు ఒప్పుకున్న 27 కేసులలో నేరస్థున్ని అరెస్టు చేయడం జరుగుతుంది. మరియు ప్రస్తుతం నిందితుని నుండి తులంన్నర బంగారం ఆభరణాలు, మరియు ఒక తుపాకీ (5ఎంఎం పిస్తోల్) ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రిసీవర్లపై కఠిన చర్యలు -- ఎస్పి గారి హెచ్చరిక:పైన పేర్కొన్న బంగారం దుకాణాల యజమానులందరూ ఒక సిండికేట్ (ఆర్గనైజర్లు) గా ఏర్పడి, నిందితుడితో చేయికలిపి దొంగతనాలు చేయిస్తున్నట్లు మరియు అక్రమంగా అయుదాలు కొనడానికి ప్రోత్సహించడం జరుగుతుంది అని దర్యాప్తులో తేలడంతో, సదరు యజమానులపై కూడా ఆర్గనైజేడ్ క్రైమ్ , ఆర్మ్స్ యాక్ట్ ,అలవాటు పడ్డ నేరస్తులు, సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరుగుతుంది. అవసరమైతే వీరిపై పీడీ యాక్ట్ (పీడీ యాక్ట్ ) కూడా నమోదు చేస్తామని వికారాబాద్ ఎస్పి గారు హెచ్చరించారు. ఈ దొంగసొమ్ము రిసీవర్లను ఖచ్చితంగా అరెస్ట్ చేయడానికి ఒక సీనియర్ పోలీస్ అధికారితో ప్రత్యేక దర్యాప్తు టీమ్‌ను ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది,దొంగ సొత్తు స్వాదీనం చేసుకొని వారిని ఖచ్చితంగా అరెస్ట్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటాము.జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, కాలనీలు, గ్రామాల్లో ఎవరైనా గుర్తుతెలియని లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వికారాబాద్ ఎస్పి గారు కోరారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని, ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని సూచించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని భరోసా ఇస్తూ, ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని వికారాబాద్ ఎస్పి గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అత్యంత ప్రతిభావంతంగా, చాకచక్యంగా వ్యవహరించి అంతర్రాష్ట్ర దొంగను పట్టుకున్న, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ మరియు వారి సిబ్బందిని వికారాబాదు ఎస్పి శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించి, రివార్డులను ప్రకటించారు

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
శుక్రవారం - 05 -జూన్ - 2026

# పాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కొత్త అడుగు.. నూతన ఔషధంతో రెట్టింపైన జీవన కాలం..



ఇటీవలి కాలంలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో పెద్దగా పురోగతి కనిపించకపోవడంతో ఈ వ్యాధిని ఎదుర్కొంటున్న రోగులకు కొత్త ఆశలు చాలా అరుదుగా లభించాయి. అయితే తాజాగా నిర్వహించిన ఒక అంతర్జాతీయ అధ్యయనం ఫలితాలు వైద్య రంగంలో ఆశాజనక సంకేతాలను పంపించాయి. డారాక్సాన్‌రాసిబ్ అనే ప్రయోగాత్మక ట్యాబ్లెట్ అధునాతన దశలో ఉన్న ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ రోగుల జీవితకాలాన్ని గణనీయంగా పెంచగలుగుతుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ ఔషధం క్యాన్సర్ కణాల పెరుగుదలకు కారణమయ్యే KRAS అనే జన్యు మార్పు చెందిన ప్రోటీన్‌ను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తుంది. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసుల్లో 90 శాతానికి పైగా ఈ ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుండగా, దాన్ని లక్ష్యంగా చేసుకునే సమర్థవంతమైన చికిత్సను అభివృద్ధి చేయడం దశాబ్దాలుగా సవాలుగానే ఉంది.

### 500 మందిపై అధ్యయనం..

మెటాస్టాటిక్ ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 500 మంది రోగులపై నిర్వహించిన అధ్యయనంలో, ఒక వర్గానికి డారాక్సాన్‌రాసిబ్ ట్యాబ్లెట్లను ఇవ్వగా, మరొక వర్గానికి అదనపు కీమోథెరపీ అందించారు. గత చికిత్సలకు స్పందించడం ఆపేసిన రోగులనే ఈ పరిశోధనలో ఎంపిక చేశారు. అధ్యయనం ప్రకారం, డారాక్సాన్‌రాసిబ్ తీసుకున్న రోగులు సగటున 13.2 నెలలు జీవించగా, కీమోథెరపీ పొందిన రోగులు 6.7 నెలలు మాత్రమే జీవించారు. అంటే ఈ కొత్త ఔషధం జీవనకాలాన్ని దాదాపు రెండింతలు పెంచినట్లు గుర్తించారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కీమోథెరపీపై ఇంత స్పష్టమైన ఆధిక్యం చూపిన తొలి ఔషధంగా ఇది నిలిచింది. ఈ ట్యాబ్లెట్లను తీసుకున్న రోగుల్లో కణతుల పరిమాణం తగ్గడంతోపాటు నొప్పి కూడా తగ్గినట్లు పరిశోధకులు తెలిపారు. అంతేకాకుండా, వారి జీవన నాణ్యత మెరుగుపడిందని, చికిత్సను ఎక్కువకాలం కొనసాగించగలిగారని వెల్లడించారు. పరిశోధన విశ్లేషణ పూర్తయ్యే సమయానికి కూడా పలువురు రోగులు ఈ ఔషధాన్ని కొనసాగిస్తుండడం గమనార్హం.

### కీమో సైడ్ ఎఫెక్ట్స్ కన్నా తక్కువే..

అయితే ఈ ఔషధం పూర్తిస్థాయి నివారణను అందించకపోయినా, దాని ప్రభావం కాలక్రమేణా తగ్గిపోయే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. అయినప్పటికీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలతో పోలిస్తే దీన్ని ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. డారాక్సాన్‌రాసిబ్ వాడకంలో ప్రధానంగా చర్మంపై తీవ్రమైన దద్దుర్లు, నోటి పుండ్లు వంటి దుష్ప్రభావాలు కనిపించాయి. అయితే తీవ్రమైన కీమోథెరపీ దుష్ప్రభావాలతో పోలిస్తే ఇవి తక్కువగా ఉన్నాయని అధ్యయనం సూచించింది. ఈ పరిశోధనకు ఔషధ తయారీ సంస్థ రివల్యూషన్స్ మెడిసిన్స్ నిధులు సమకూర్చింది. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ ఈ ఔషధానికి వేగవంతమైన సమీక్ష ప్రక్రియను చేపట్టాలని యోచిస్తోంది. అంతవరకు అర్హత కలిగిన రోగులకు ప్రత్యేక అనుమతుల ద్వారా ఈ చికిత్స అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయి.

### క్యాన్సర్ పరిశోధనలకు మరింత ఊతం..

ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్లలో ఒకటి. ప్రారంభ దశలో గుర్తించడం కష్టమవడం వల్ల ఇది తరచూ ఇతర అవయవాలకు వ్యాపించిన తర్వాతే బయటపడుతుంది. అమెరికాలో ఈ ఏడాది సుమారు 67 వేల కొత్త కేసులు నమోదయ్యే అవకాశం ఉండగా, 52 వేల మందికి పైగా ఈ వ్యాధితో మరణించే అవకాశముందని అంచనా. కొత్త ఔషధం విజయంతో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ పరిశోధనలకు మరింత ఊతం లభించే అవకాశముంది. ప్రస్తుతం KRAS జన్యు మార్పులను లక్ష్యంగా చేసుకుని పలు కొత్త ఔషధాలు అభివృద్ధి దశలో ఉన్నాయి. అలాగే శస్త్రచికిత్స అనంతరం క్యాన్సర్ మళ్లీ రాకుండా నిరోధించేందుకు రోగనిరోధక వ్యవస్థను శిక్షణ ఇచ్చే వ్యాక్సిన్లపై కూడా పరిశోధనలు కొనసాగుతున్నాయి. డారాక్సాన్‌రాసిబ్ పూర్తి నివారణ కాకపోయినా, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశమున్న కీలక అభివృద్ధిగా వైద్య నిపుణులు భావిస్తున్నారు.

# సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఆరోగ్య పద్ధతులను ఫాలో అవుతున్నారా.. అయితే జాగ్రత్త..



సోషల్ మీడియా యుగంలో ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలు, ట్రెండ్‌లు, తక్షణ ఫలితాలు ఇస్తాయనే వాదనలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యం లేదా గట్ హెల్త్‌కు సంబంధించిన అనేక సలహాలు సోషల్ మీడియా వేదికలపై వైరల్ అవుతున్నాయి. అయితే వాటిలో ప్రతి ట్రెండ్‌కు శాస్త్రీయ ఆధారాలు ఉండవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంటర్నెట్‌లో విస్తృతంగా ప్రచారం పొందుతున్న కొన్ని గట్ హెల్త్ ట్రెండ్‌లు వాస్తవానికి ప్రయోజనాల కంటే సమస్యలను ఎక్కువగా కలిగించే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఫైబర్ మ్యాక్సింగ్ పేరుతో ఒకేసారి అధిక మొత్తంలో ఫైబర్ తీసుకోవడం ప్రారంభిస్తున్నారు. సైలియం, ఇన్యులిన్, చియా గింజలు వంటి ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలను ఒకే స్మూతీలో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తున్నారు. అయితే ఒక్కసారిగా అధిక ఫైబర్ తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. గట్ మైక్రోబయోమ్ కొత్త ఆహార మార్పులకు అలవాటు పడేందుకు సమయం అవసరం. అందుకే ఫైబర్ మోతాదును క్రమంగా పెంచుకోవడం మంచిది.

### పచ్చి పాలు వద్దు..

మరోవైపు ప్రతి వంటకాన్ని బీఫ్ టాలోలో వండే అలవాటు కూడా సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందుతోంది. అయితే ఇందులో సంతృప్త కొవ్వులు అధికంగా ఉండటంతో అధిక మోతాదులో తీసుకుంటే గట్‌లో హానికరమైన బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా పేగుల రక్షణ వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. పాశ్చరైజ్ చేయని పచ్చి పాలు గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయనే నమ్మకం కూడా ఇటీవలి కాలంలో బాగా వ్యాపించింది. అయితే ఇలాంటి పాలలో సాల్మొనెల్లా, ఈ-కోలి, లిస్టీరియా వంటి ప్రమాదకర బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. ఇవి తీవ్రమైన జీర్ణ సంబంధిత ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతాయి. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, బలహీన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.

### క్లోరోఫిల్ వాటర్ సేఫ్ కాదు..

అలాగే గట్ డీటాక్స్ పేరుతో క్లోరోఫిల్ వాటర్ తాగడం కూడా ఇటీవల ట్రెండ్‌గా మారింది. అయితే మన జీర్ణవ్యవస్థకు ప్రత్యేకంగా డీటాక్స్ అవసరం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్లోరోఫిల్ వాటర్ వల్ల గట్ ఆరోగ్యం మెరుగుపడుతుందనే అంశానికి సరైన శాస్త్రీయ ఆధారాలు లేవు. దీనికి బదులుగా సహజ కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం మరింత ప్రయోజనకరం. సోషల్ మీడియాలో వైరల్ అయిన బీన్‌టాక్ ఛాలెంజ్ లో రోజుకు రెండు కప్పుల బీన్స్ తినాలని ప్రోత్సహిస్తున్నారు. బీన్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉండటం నిజమే అయినప్పటికీ, ఒక్కసారిగా అంత మోతాదులో తీసుకోవడం చాలామందిలో కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల బీన్స్ వినియోగాన్ని కూడా క్రమంగా పెంచుకోవడం ఉత్తమం.

### హెర్బల్ ఉత్పత్తులు..

ఇక పారాసైట్ క్లెన్స్ పేరుతో మార్కెట్లో లభించే కొన్ని హెర్బల్ ఉత్పత్తులు కూడా విస్తృత ప్రచారం పొందుతున్నాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో కనిపించే చాలా జీర్ణ సమస్యలకు పరాన్నజీవులు కారణం కావు. ఇలాంటి క్లెన్స్ ఉత్పత్తులు పేగులను చికాకు పెట్టడమే కాకుండా, పోషకాహార లోపాలకు కూడా దారితీసే అవకాశం ఉంటుంది. గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సోషల్ మీడియాలో కనిపించే ప్రతి ట్రెండ్‌ను అనుసరించాల్సిన అవసరం లేదు. శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఆహారపు అలవాట్లు, సమతుల ఆహారం, తగినంత నీరు, క్రమమైన వ్యాయామం వంటి దీర్ఘకాలిక ఆరోగ్యకరమైన పద్ధతులే జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.


# ఏఐ క్లిక్.. ప్రాజెక్టుకు కిక్

**ఇంజనీరింగ్ విద్యలో సరికొత్త ఒరవడి**
**ఓపెన్ ఏఐతో డీ బగ్గింగ్.. గిట్‌హబ్‌తో ప్రాజెక్టులో స్పీడ్ క్యాన్వా మేజిక్‌తో సూపర్ డిజైన్..రోబోటిక్స్‌కు ఆటోమేటెడ్ కోడ్**
**అన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లోనూ వాడాలంటూ వర్సిటీలకు ఏఐసీటీఈ సూచన**

ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రాజెక్టు వర్క్ స్వరూపం పూర్తిగా మారబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఆధారపడాల్సిన పరిస్థితి వస్తోంది. దీనికోసం కొన్ని ప్రత్యేక టూల్స్ కూడా సిద్ధమయ్యాయి. దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీలు ఇప్పటికే ఏఐ ఆధారిత ప్రాజెక్టు వర్క్‌లు చేస్తున్నాయి. విద్యార్థి సృజనాత్మకతకు కొత్త సాంకేతికత ఉపయోగపడుతోందని నిపుణులు అంటున్నారు. ఇటీవల దీనిపై అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) అధ్యయనం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో లభించే సరికొత్త టూల్స్‌ను అన్ని కాలేజీలు అనుసరించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఇటీవల దేశంలోని అన్ని యూనివర్సిటీలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్యం పెంచేందుకు ప్రాజెక్టు వర్క్ కీలకం. టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా ఏఐ ద్వారా దీనిని చేయడం వల్ల నాణ్యత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

### విభిన్న టూల్స్

ఇంజనీరింగ్ విద్యార్థులకు తొలి ఏడాది నుంచి ప్రాజెక్టు వర్క్ చేయడానికి, అవసరమైన సలహాలు ఇవ్వడానికి అనేక టూల్స్ సిద్ధంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించిన ప్రతి డేటాను క్లౌడ్ ద్వారా ఏఐ తీసుకుంటుంది. కేవలం విద్యార్థి చదివే రాష్ట్రానికే పరిమితం కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమాచార సేకరణకు ఏఐ టూల్స్ ఉపయోగపడతాయి. ప్రపంచ స్థాయిలో ఇంజనీరింగ్ విద్య, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటిని రూపొందించారు.



‘ ఓపెన్ ఏఐ రూపొందించిన చాట్ జీపీటీ ద్వారా ప్రాజెక్ట్ ఐడియాలు, కోడింగ్, డీ బగ్గింగ్, డాక్యుమెంటేషన్ పనులు సులభమవుతాయి.

‘ గిట్‌హబ్ కాపిలాట్ కోడ్ ఆటోమేటిక్‌గా పనులను సూచిస్తూ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టుల అభివృద్ధిని వేగవంతం చేస్తోంది.

‘ గూగుల్ జెమినీ డేటా విశ్లేషణ, సాంకేతిక నివేదికలు, ప్రజెంటేషన్ల తయారీలో ఉపయోగపడుతోంది.

‘ ఆంత్రోపిక్ అభివృద్ధి చేసిన క్లాడ్ పెద్ద డాక్యుమెంట్లను విశ్లేషించడం, పరిశోధన నివేదికలను రూపొందించడంలో సహకరిస్తోంది.

‘ పర్‌ప్లెక్సిటీ ఏఐ పరిశోధనకు అవసరమైన మూలాలను వేగంగా గుర్తించి సమాచారాన్ని అందిస్తోంది.

‘ కాన్వా మేజిక్ డిజైన్ ప్రాజెక్టు ప్రజెంటేషన్లు, పోస్టర్లు, డిజైన్‌లను ఏఐ సహాయంతో రూపొందిస్తోంది.

### కోడింగ్‌లోనూ ఏఐ కీలకం

కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు కోడ్ అభివృద్ధికి ఏఐను విస్తృతంగా ఉపయోగిస్తుండగా, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ విద్యార్థులు కూడా వెనుకబడటం లేదు. సర్క్యూట్ డిజైన్ల కోసం ఏఐ ఆధారిత సిమ్యులేషన్ టూల్స్ వాడుతున్నారు. రోబోటిక్స్ ప్రాజెక్టులకు ఆటోమేటెడ్ కోడ్ జనరేషన్ వాడకం పెరిగింది. క్యాడ్ మోడలింగ్‌కు జనరేటివ్ డిజైన్ సాఫ్ట్‌వేర్, ఐవోటీ ప్రాజెక్టులకు సెన్సార్ ఇంటిగ్రేషన్ సూచనలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. డేటా సైన్స్ ప్రాజెక్టులకు ఆటోమేటెడ్ అనలిటిక్స్ ప్లాట్‌ఫాంలు అందుబాటులో ఉన్నాయి. వచ్చే ఐదేళ్లలో ఇంజనీరింగ్ ప్రాజెక్టు వర్క్‌లో ఏఐ కీలకంగా మారనుంది. సమస్య ఎంపిక నుంచి ప్రొటోటైప్ రూపకల్పన, పరీక్షలు, డాక్యుమెంటేషన్, ప్రజెంటేషన్ వరకు ప్రతి దశలో ఏఐ సహాయకారిగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఇంజనీరింగ్ విద్యలో సృజనాత్మకత, ఆవిష్కరణ, పరిశ్రమ అనుసంధానం కొత్త స్థాయికి చేరుకునే అవకాశం ఉందని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఏఐ రేసులో గూగుల్ మహా వ్యూహం




కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో గ్లోబల్ లీడర్‌గా నిలిచేందుకు గూగుల్ మాతృ సంస్థ ‘ఆల్ఫాబెట్ ఇంక్’ కళ్లు చెదిరే స్థాయి పెట్టుబడులకు తెరలేపింది. ఏఐ వ్యయ ప్రణాళికల కోసం నిధుల సమీకరణను భారీగా పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల క్రితమే ప్రకటించిన 80 బిలియన్ డాలర్ల ఆఫర్‌ను, తాజాగా 84.75 బిలియన్ డాలర్లకు (సుమారు 85 బిలియన్ డాలర్లు) పెంచుతున్నట్లు సంస్థ ప్రకటించింది. సాధారణంగా భారీ టెక్ కంపెనీలు షేర్ల బైబ్యాక్‌లకే మొగ్గు చూపుతాయి. కానీ అందుకు భిన్నంగా ఆల్ఫాబెట్ ఇంత పెద్ద మొత్తంలో ఈక్విటీని ఆఫర్ చేయడం ద్వారా మార్కెట్ నుంచి నగదు సేకరించడం టెక్ చరిత్రలోనే అత్యంత అరుదైన పరిణామంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### నిధుల సమీకరణను విశ్లేషిస్తే..

ఈ మెగా ఫండ్ రైజింగ్ ప్లాన్‌ను ఆల్ఫాబెట్ అత్యంత వ్యూహాత్మకంగా విభజించింది. ఈ ఏడాది మూడో త్రైమాసికం (క్యూ3) నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రోగ్రామ్ ద్వారా బహిరంగ మార్కెట్లో నేరుగా వాటాలను విక్రయించి 40 బిలియన్ డాలర్లు సేకరిస్తారు. ప్రఖ్యాత ఇన్వెస్టర్ వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్వే ఇంక్‌తో 10 బిలియన్ డాలర్ల విలువైన భారీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. క్లాస్ ఏ కామన్ స్టాక్, క్లాస్ సీ క్యాపిటల్ షేర్ల రూపంలో 18 బిలియన్ డాలర్లను సేకరించబోతున్నట్లు తెలుస్తుంది. మిగిలిన 16.75 బిలియన్ డాలర్లను డిపాజిటరీ షేర్ల ద్వారా భర్తీ చేయనున్నారు.

### మెగా డీల్

బ్లూమ్‌బెర్గ్ డేటా ప్రకారం.. ఆల్ఫాబెట్ గతంలో అనుకున్న 80 బిలియన్ డాలర్ల మార్కుతోనే గ్లోబల్ ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద లావాదేవీగా రికార్డు సృష్టించడానికి సిద్ధమైంది. గతంలో బ్రెజిలియన్ చమురు దిగ్గజం ‘పెట్రోలియో బ్రెసిలిరో ఎస్ఏ’(పెట్రోబ్రాస్) సాధించిన 70 బిలియన్ డాలర్ల రికార్డు అమ్మకాలను ఆల్ఫాబెట్ తాజా ఆఫర్ వెనక్కి నెట్టేయనుంది. సాధారణంగా గూగుల్ లాంటి క్యాష్-రిచ్ కంపెనీలు తమ షేర్ల విలువను పెంచడానికి బైబ్యాక్ విధానాన్ని ఎంచుకుంటాయి. కానీ, దానికి భిన్నంగా ఈక్విటీని విక్రయించి 85 బిలియన్ డాలర్ల భారీ నిధులు సమకూర్చుకుంటోందంటే.. ఏఐ రేసులో ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో నిలవాలనే గూగుల్ దూకుడు స్పష్టమవుతోందని కొందరు నిపుణులు చెబుతున్నారు.

### ఎన్విడియాకు గట్టి పోటీ.. సొంత చిప్‌లపై గురి!

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏఐ ప్రాసెసర్ల మార్కెట్లో ఎన్విడియా కార్ప్ ఆధిపత్యం నడుస్తోంది. అయితే, విపరీతమైన కంప్యూటింగ్ శక్తి అవసరమయ్యే ఈ పరిశ్రమలో ఎన్విడియాకు ప్రత్యామ్నాయంగా గూగుల్ తన సొంత ఏఐ చిప్‌లైన ‘టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లు’(టీపీయూ)పై దృష్టి పెట్టింది. ఈ అంతర్గత చిప్స్ టెక్నాలజీని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికే ఈ నిధులను ప్రధానంగా వినియోగించనున్నట్లు సమాచారం. మరోవైపు, జనరేటివ్ ఏఐ సాంకేతికతను పూర్తిస్థాయిలో అందిపుచ్చుకోవడానికి గూగుల్‌తో పాటు మైక్రోసాఫ్ట్, మెటా వంటి మెగా కంపెనీలు కూడా ఏఐ డేటా సెంటర్ల నిర్మాణంలో పోటీ పడుతున్నాయి. దీనివల్ల పరిశ్రమలో మూలధన వ్యయాలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి.

# ప్రయోగం నుంచి వినియోగం వైపు

**ఏఐ మోడల్స్‌ని ఉపయోగించడంలో ముందున్న ఐటీ కంపెనీలు**
**లిస్టులో టీసీఎస్, ఇన్ఫీ, విప్రో**
**3 లక్షలకు పైగా ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ అందుబాటులో**

న్యూఢిల్లీ: దేశీ ఐటీ పరిశ్రమ కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా పరీక్షించే దశ నుంచి క్రమంగా విస్తృతంగా వినియోగించే దశ వైపు మళ్లుతున్నాయి. సంస్థాగతంగా కార్యకలాపాలకు సంబంధించి పూర్తి స్థాయిలో ఏఐ ఏజెంట్లను అనుసంధానం చేసుకుంటున్నాయి. గత ఆరు నెలల వ్యవధిలో దేశీ ఐటీ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రో సంస్థలు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ వినియోగాన్ని మూడు లక్షల మందికి పైగా ఉద్యోగులకు అందుబాటులోకి తెచ్చాయి. తద్వారా అంతర్జాతీయంగా భారీ స్థాయిలో ఏఐని వినియోగిస్తున్న దిగ్గజాల సరసన చేరాయి. భారత్‌లో గణనీయంగా సిబ్బంది ఉన్న యాక్సెంచర్ కూడా వేల కొద్దీ ఉద్యోగులకు కోపైలట్‌ని అందుబాటులోకి తెచ్చే ప్రక్రియ చేపట్టింది. ‘రోజువారీ ఉత్పాదకతను పెంచుకునేందుకు, కలిసి పనిచేయడాన్ని ప్రోత్సహించేందుకు, తెలివిగా నిర్ణయాలను తీసుకోవడంలోను తోడ్పడేందుకు మేము 1,00,000 మంది సిబ్బందికి మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్‌ని అందుబాటులోకి తెచ్చాం‘ అని టీసీఎస్ సీఈవో కె. కృతివాసన్ తెలిపారు. సంస్థ రోజువారీ కార్యకలాపాల్లో టెక్నాలజీని భారీగా వినియోగించడం ద్వారా అవకాశాలను మరింతగా అందిపుచ్చుకోవచ్చని ఇన్ఫోసిస్ సీఈవో సలిల్ పరేఖ్ తెలిపారు. ఏఐని తాము రోజువారీ పనుల్లో అనుసంధానిస్తున్నామని, తద్వారా ఉత్పాదకతను పెంచుకోవడం, నిర్ణయాలను పక్కాగా అమలుచేయడం, ఆవిష్కరణలను వేగవంతం చేయడంలాంటి అంశాలకు ఏఐ ఉపయోగపడుతుందని విప్రో సీఈవో శ్రీని పల్లియా తెలిపారు.




### కలిసి పని చేసే హైబ్రిడ్ విధానం..

ఏఐ కార్యకలాపాలను కేవలం స్టాండెలోన్ సాధనాలుగా కాకుండా మనుషులు, ఏజెంట్లు కలిసి పని చేసే విధానంగా తీర్చిదిద్దుకోవడంపై కంపెనీలు కసరత్తు చేస్తున్నాయి. మైక్రోసాఫ్ట్‌కి చెందిన వర్క్ ట్రెండ్స్ ఇండెక్స్ 2026 ప్రకారం ఈ తరహా ఏఐ వినియోగం .. ప్రాథమిక ఆటోమేషన్ పరిధిని దాటి విశ్లేషణ, సమస్యల పరిష్కారంలాంటి పనులను సులభతరం చేస్తోంది. కంపెనీవ్యాప్తంగా ఏఐని ఉపయోగించడం వల్ల దేశీ ఐటీ దిగ్గజాలకు భారీగా ఆదా అవుతోంది. ప్రతి మూడు నెలలకు 2,50,000 ఫుల్ టైమ్ పనిదినాల సమయం ఆదా అవుతోందని విప్రో తెలిపారు. అలాగే తమ సిబ్బంది 29,000 పైగా కస్టమ్ ఏఐ ఏజెంట్లను రూపొందించినట్లు వివరించారు. ఇక టీసీఎస్ విషయానికొస్తే.. నిర్దిష్ట పని పూర్తి చేసేందుకు పట్టే సమయం దాదాపు 35 శాతం మేర తగ్గింది. దేశీ ఐటీ పరిశ్రమ పరిమాణం దాదాపు 300 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

### ఏఐ డీప్‌ఫేక్‌లతో వ్యాపారానికి రిస్కు విప్రో వెల్లడి

ఏఐ వినియోగం వేగవంతం కావడమనేది రిస్న్?కలతో కూడుకున్న వ్యవహారమని ఐటీ దిగ్గజం విప్రో హెచ్చరించింది. లోపభూయిష్టమైన అల్గోరిథంలు, పక్షపాత ధోరణులు, మారిపోతున్న నిబంధనలు, డీప్‌ఫేక్‌లు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మొదలైన వాటి రీత్యా తమ వ్యాపారానికి లీగల్‌గా, ఆర్థికంగా, పేరు ప్రతిష్టలపరంగా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని 2025--26 ఆర్థిక సంవత్సరం వార్షిక నివేదికలో కంపెనీ పేర్కొంది. తమ క్లయింట్లకు అందించే సేవల్లోనూ, అంతర్గతంగా కార్యకలాపాల్లోను జనరేటివ్, అటానామస్ ఏఐని విస్తృతంగా వినియోగిస్తున్నప్పటికీ ఈ సాంకేతికత విషయంలో అనిశ్చితి నెలకొందని వివరించింది. పరిమిత స్థాయి మానవ జోక్యంతో ఏఐ సిస్టమ్‌లు పని చేయడం వల్ల అనుకోని ఫలితాలు వచ్చే రిస్న్?కలు ఉన్నాయని పేర్కొంది. ఈ సర్వీసుల్లో లోపాల వల్ల ప్రాజెక్టుల్లో జాప్యం లాంటి రిస్కులు ఉండొచ్చని విప్రో తెలిపింది.

### కొన్ని సర్వీసులకు డిమాండ్ తగ్గుతుంది

ఏఐ ఆటోమేషన్ పెరగడం, సామర్థ్యాలు మెరుగుపడటం, క్లయింట్ టూల్స్‌ని వినియోగించడం లాంటి అంశాల వల్ల నిర్దిష్ట కోర్ సర్వీసులకు డిమాండ్ తగ్గొచ్చని విప్రో పేర్కొంది. ఫలితంగా ధరలు, లాభాల మార్జిన్లు, సర్వీసులపై ప్రతికూల ప్రభావం పడొచ్చని వివరించింది. అలాగే ఏఐ వినియోగంతో లీగల్, నియంత్రణ సంస్థ నిబంధనల అమలుపరంగా కూడా సవాళ్లు ఎదురుకావచ్చని పేర్కొంది. ఒకవేళ ఏఐ ఎనబుల్డ్ సొల్యూషన్స్ వల్ల క్లయింట్లకు, వారి కస్టమర్లకు లేదా థర్డ్ పార?టలకు హాని జరిగితే తమ సంస్థ లిటిగేషన్లు, నియంత్రణ సంస్థ చర్యలను ఎదుర్కొనాల్సి రావొచ్చని విప్రో తెలిపింది. విప్రో ఐటీ సర్వీసుల్లో 62 శాతం ఆదాయం అమెరికన్ దేశాల నుంచి, 27 శాతం యూరప్ దేశాల నుంచి ఉంటోంది. అయితే, పశ్చిమాసియా, దక్షిణాసియాలో ఉద్రిక్తతల వల్ల సరఫరా వ్యవస్థ దెబ్బతినొచ్చని, ద్రవ్యోల్బణంపరమైన ఒత్తిడిళ్లు పెరగొచ్చని, వ్యాపారాలపై విశ్వసనీయత తగ్గొచ్చని విప్రో పేర్కొంది. ఫలితంగా క్లయింట్లు టెక్నాలజీపై వ్యయాలను తగ్గించుకోవడానికి లేదా జాప్యం చేయడానికి దారి తీయొచ్చని వివరించింది. ఇక దేశీయంగా పెరుగుతున్న వేతన వ్యయాల కారణంగా అమెరికా, యూరప్‌లోని టెక్ కంపెనీలతో పోలిస్తే మన కంపెనీలకు పోటీపడే సామ ర్థ్యాలు తగ్గొచ్చని తెలిపింది.

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగం..

# రంగు మల్లికార్జున్ గౌడ్..



జనగాం జిల్లా లోకల్ గైడ్ )గురువారం హైదరాబాద్‌లోని హేమనగర్‌లో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బెల్ట్ గ్రేడింగ్‌లను సాధించారని కరాటే మాస్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. విద్యార్థుల కృషి, క్రమశిక్షణ ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకరాటే కేవలం క్రీడ మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణను పెంపొందించే ఉత్తమ మార్షల్ ఆర్ట్ అని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కరాటే శిక్షణ ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఆత్మరక్షణ కోసం కరాటేను అభ్యసించాలని, లక్ష్యసాధన కోసం నిరంతరం సాధన చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కొయ్యడ ప్రసాద్, ఇన్స్టక్టర్స్ అక్షిత్ మణివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..బేరి రామచందర్ యాదవ్

-బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం కల్పించాలని కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి



హైదరాబాద్, జూన్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గడ్డం ప్రసాద్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే బడుగు, బలహీన వర్గాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు రాజ్యాధికారంలో మరింత ప్రాధాన్యం కల్పించే దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని బీసీ కులాల తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (ఆర్టీసీ) నాయకుడు జె. జంగయ్య యాదవ్, రాజు గౌడ్, కృష్ణ ముదిరాజ్, అశోక్, కిషోర్‌తో పాటు వివిధ బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొని స్పీకర్ గడ్డం ప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సెస్సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి...

# జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని

పరీక్షార్థులు ఉదయం 9.35 గంటల తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడరు

ఖమ్మం, జూన్ 04:లోకల్ గైడ్ :జూన్ 2026 ఎస్సెస్సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి 11 వరకు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎన్ఎస్‌సీ కాలనీ, ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిక్కా బజార్, ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతి నగర్, ఖమ్మంలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 1,037 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, పరీక్షల పర్యవేక్షణ కోసం ఒక పరీక్షా జోన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, మూడు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించినట్లు వెల్లడించారు.పరీక్షార్థులు పరీక్ష ప్రారంభానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 9.35 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, పుస్తకాలు, నోట్స్, ఇతర అనధికారిక వస్తువులను అనుమతించబోమని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులు క్రమశిక్షణ పాటించి పర్యవేక్షకుల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని కోరారు.ఓఎంఆర్ జవాబు పత్రంపై అభ్యర్థులు తమ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని, ఫోటో కలిగిన హాల్ టికెట్‌ను వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఆ ప్రకటనలో తెలిపారు.

# వికలాంగుల గౌరవాన్ని కించపరిచిన వారిపై పోలీసులకు ఫిర్యాదు.

- వికలాంగులను అవమానపరిస్తే సహించము.
- వికలాంగులను అవమానించిన సోషల్ మీడియా వీడియోపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.
- డిసెబిలిటీ, రూరల్ డెవలప్మెంట్ రాష్ట్ర అధ్యక్షుడు కూర యాదయ్య.



లోకల్ గైడ్ తాండూర్:సామాజిక మాధ్యమంలో వికలాంగులను అవమానించే విధంగా ప్రసారం చేసిన వీడియోపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిసెబిలిటీ అండ్ రూరల్ డెవలప్మెంట్ అసోసియేషన్ (డీఆర్‌డీఏ) రాష్ట్ర అధ్యక్షుడు కూర యాదయ్య, పలువురు పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ...ఇటీవల “సీమాంధ్ర మీడియా” పేరుతో నిర్వహిస్తున్న ఫేస్‌బుక్ పేజీలో ప్రచురితమైన ఒక వీడియోలో వికలాంగులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉపయోగించిన పదజాలం వికలాంగుల మనోభావాలను దెబ్బతీసేలా ఉండటమే కాకుండా,తమ గౌరవాన్ని కించపరిచే ప్రయత్నంగా భావిస్తున్నామని తెలిపారు.ఈ మేరకు, బాధితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. వికలాంగులపై అవమానకర వ్యాఖ్యలు చేయడం, వివక్ష చూపడం వికలాంగుల హక్కుల చట్టం--2016 ప్రకారం శిక్షార్హమైన నేరమని ఆయన పేర్కొన్నారు.వీడియోపై విచారణ జరిపి, వీడియోను పోస్ట్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. అలాగే భవిష్యత్తులో వికలాంగులపై ఇలాంటి అవమానకర ప్రచారం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వికలాంగుల గౌరవ పరిరక్షణ అందరి బాధ్యతసమాజంలో వికలాంగులకు సమాన హక్కులు, గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, నర్సింహులు, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కడియాల కుంట తండా క్రికెట్ టోర్నమెంట్

## మొదటి విజేతగా సీఎస్కే రెండో విజేతగా ముంబై ఇండియన్స్

మొదటి బహుమతి దాత వార్డ్ నెంబర్ గోపి నాయక్

రెండో బహుమతి దాత మూడవ వినోద్ నాయక్

కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్ తావు సింగ్ నాయక్ మరియు వార్డ్ సభ్యులు



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరుక్నగర్ మండలం కడియాలకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో గత ఐదు రోజులుగా జరుగుతున్న కీర్తి శేషులు రాకేష్ నాయక్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కడియాల కుంట తండా ప్రీమియర్ లీగ్ సీజన్ 4 నేటితో ఘనంగా ముగిశాయి. ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో చెన్నై సూపర్



కింగ్ వర్సెస్ ముంబై ఇండియన్స్ జట్లు హోరాహోరీగా తలబడ్డాయి. ఫైనల్ గా చెన్నై సూపర్ కింగ్ విజయం సాధించడం జరిగింది. చెన్నై జట్టుకు వార్డ్ సభ్యులు గోపి నాయక్ 12 వేల రూపాయలు మరియు టోపీని మొదటి బహుమతిగా అందించడం జరిగింది. అదేవిధంగా రన్నర్పుగా గెలిచిన ముంబై జట్టుకు వినోద్ నాయక్ 8 వేల రూపాయలు మరియు రూపీని రెండో బహుమతిగా అందజేయడం జరిగింది. మరియు బెస్ట్ బ్యాట్ మాన్ గా నేనవత్ సందీప్ మరియు బెస్ట్ బౌలర్ గా పాల్తావత్ శివ ( గుండు ) నిలిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ డిప్యూటీ సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు గోపి నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు యువకులు క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎప్పుడూ తమ వెంబడే ఉంటామని తమకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని మొదటి బహుమతి దాత గోపి నాయక్ అన్నారు. అనంతరం రెండో బహుమతి దాత వినోద్ మాట్లాడుతూ క్రీడలను క్రీడలు గానే చూడాలని ఎలాంటి వ్యత్యాసాలు చూపించకూడదని అందరూ కలిసికట్టుగా ఆడి ఉన్నత స్థాయికి వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా డిప్యూటీ సర్పంచ్ తావు సింగ్ నాయక్ వార్డు సభ్యులు గోపి నాయక్ చాట్ పట రవీందర్ నాయక్ నీలా భాస్కర్ నాయక్, దేవి రవి నాయక్, యువ జర్నలిస్ట్ నరేందర్ నాయక్, వివో రాజు నాయక్, వినోద్ నాయక్, రాత్లావత్ రమేష్, శివ, వినోద్, సిద్ధు, మెగావత్ రమేష్ మునావత్ కిషన్ మరియు ఆర్గనైజర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జడ్చర్ల బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు

పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్)నేడు తెలంగాణ ముఖమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఉదండాపూర్ రిజర్వాయర్ పర్యటన అనంతరం జడ్చర్లలో కల్వకుర్తి రోడ్డులో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.అంతకుముందు జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రెస్ మీట్ నిర్వహించి రేపటి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదిర గ్రామంలో హైమాస్ట్ లైట్స్ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ప్రారంభోత్సవంలో పాల్గొన్న సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో రెండు హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు



( లోకల్ గైడ్ షాద్ నగర్)జిల్లెడ్ చౌదరిగూడ మండలంలోని ఎదిరా గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమస్ట్ లైట్లని నిన్న బుధవారం రాత్రి గ్రామ సర్పంచ్,మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో ప్రారంభించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు.గ్రామాల్లో,హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు తాగునీరు తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కోరిన వెంటనే తనవంతు సహాయంగా సొంత నిధులను వెచ్చించి హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎదిర గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి దామోదర్ రెడ్డి,ఏదిర గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యప్రమోద్,జిల్లెడ్ చౌదరి గూడ మండల దీ=గా మాజీ అధ్యక్షులు కోనేరి నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు, ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ కన్న జంగయ్య,మల్కంపహడ్ గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్,గుంజల్ పహాడ్ సర్పంచ్ వెంకటయ్య,మహాదేవ్ పూర్ గ్రామ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉమేంత్యాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు హనుమంత్ రెడ్డి,శివకుమార్,నిల నర్సింలు ఏదిరా గ్రామ ఉప సర్పంచ్ భాస్కర్ ,పెద్దఎల్కిచర్ల ఉపసర్పంచ్ గుడిసె బాలరాజ్,కాసులబాద్ గ్రామ ఉపసర్పంచ్ దిమ గణేష్, తుమ్మలపల్లి గ్రామ ఉపసర్పంచ్ పిట్ట చంద్రశేఖర్,ఏదిరా గ్రామ కమిటీ అధ్యక్షులు జోగు రాములు,చింతకుంట గ్రామ కమిటీ అధ్యక్షులు మాన్య నాయక్,జిల్లెడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు చించేటి ప్రకాష్,గుంజలపహాడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు లాలు,మాజీ మండల యువత అధ్యక్షులు మీదిగడ్డ నవీన్ పటేల్ బిఆర్ఎస్ నాయకులు ఏదిరా శ్రీనివాస్ రెడ్డి, బాసు నర్సింలు, సలీం,రామస్వామి,ఎదిరా నర్సింలు,జాకారం వెంకన్న,యాదయ్య, దశరథం,బాలింగం, వడ్ల రాములు, గోపాల్, కన్న మహేష్,కృష్ణ, శేఖర్,మాసుల నరేష్,నర్సింలు, సంతోష్ నాయక్,నల్లకంటి వెంకటయ్య, పీర్జాపూర్ రమేష్ యాదవ్, శ్రీరాములు యాదవ్,గడ్డమిది శేఖర్,సత్యమ్మ, సులోచన, శ్రీనివాస్ గౌడ్, గోపాల్, జై. యాదయ్య.రాజు, యాదయ్య,లక్ష్మి దేవిపల్లి శేఖర్,వెంకటేష్,ఎల్లప్ప,వెంకటేష్,మల్లేష్, తూంపల్లి సురేష్,డ్. శ్రీనివాస్ రెడ్డి, చౌదరి గూడ యాదయ్య,దిక్షిత్ రెడ్డి,ముకుంద రెడ్డి,చెందు,వడ్డె శ్రీకాంత్,రాందాస్ నాయక్, సురేష్, వెంకటేష్,బాలు నాయక్, రవి నాయక్, రమేష్ నాయక్,వడ్డె మల్లేష్,శ్రీను,రమేష్,శ్రీధర్ సోహెల్,బాలయ్య,డి.శ్రీను,రమేష్,గ్రామ పెద్దలు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జడ్చర్ల సభను విజయవంతం చేద్దాం ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్



( లోకల్ గైడ్ షాద్ నగర్)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్చర్లలో నిర్వహించనున్న మహా బహిరంగ సభను విజయవంతం చేయాలని ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాల విజయాలను ప్రజలకు వివరించేందుకు నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.ఈ నెల 5వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకోవాలని తెలిపారు. అనంతరం జడ్చర్ల--కల్వకుర్తి రోడ్డులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభా ప్రాంగణానికి తరలివెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పారు. ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని రాయికల్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా గ్రామ గ్రామం నుంచి జనసంద్రంలా తరలివచ్చి జడ్చర్ల సభను చరిత్రలో నిలిచేలా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు..

## జనగణన జాబితా వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలి -- సూపర్వైజర్లకు ఆదేశాలు



కొత్తగూడెం, జూన్ 4 (లోకల్ గైడ్ న్యూస్) :జనగణన-2027 ప్రక్రియలో రూపొందించే జాబితా ప్రజల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సూపర్వైజర్లతో జనగణన నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ సమయంలో ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని సూచించారు. జనగణన జాబితాలో నమోదు చేసే సమాచారం వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా, ఖచ్చితంగా ఉండేలా ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి సర్వే పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎలాంటి లోపాలు లేదా పొరపాట్లు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి సేకరించే వివరాలను పారదర్శకంగా నమోదు చేసి ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రత్యేకంగా కేటీపీఎస్, సింగరేణి ప్రాంతాల్లో జనగణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని, అక్కడి ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో వివరాల సేకరణ చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనగణన కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సూపర్వైజర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర సవరణ పకడ్బందీగా చేపట్టాలి.... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి చంద్రయ్య,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి రాములు,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,ప్రత్యేక ఉపపాలన అధికారి డి చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ఈనెల 25నుండి జూలై 24వరకు ఇంటింటి గణన చేపట్టాలని,ఎన్యుమరేషన్ ఫారం నమోదు తర్వాత బూత్ స్థాయి అధికారులు వివరాలను పరిశీలించాలని,సరైన అర్హత గల ఓటర్ల ముసాయిరా జాబితా తయారుచేసి,నివేదికలు పరిశీలించి హేతుబద్ధీకరించిన ముసాయిదా జాబితాను 31న ప్రచురించాలని తెలిపారు.జూలై 31నుండి ఆగస్టు 30వరకు ముసాయిదా జాబితాపై వచ్చిన ఫిర్యాదులు,అభ్యంతరాలను స్వీకరించాలని,జూలై 31నుండి సెప్టెంబర్ 28వరకు ఎన్యుమరేషన్ ఫారాలపై నిర్ణయం,ఫిర్యాదులు,అభ్యంతరాలు పరిష్కరించే దిశగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని,ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని కుటుంబానికి సంబంధించిన ఓటర్లు అందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోనికి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని తెలిపారు.మ్యాపింగ్,ఓటర్ల తొలగింపు ప్రక్రియలలో రాజకీయ పార్టీల నుండి నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు.ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని,అర్హత గల ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు.అక్టోబర్1న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా 2 ఆపైన ఓటరు గుర్తింపు కార్డులు కలిగి ఉన్నట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని,ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండాలని,ఈ విషయమై ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ కార్డులు కలిగి ఉన్నట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.మరణించిన వారి వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో రాకూడదని,ఒకవేళ తుది జాబితాలో మరణించిన వారి వివరాలు వచ్చినట్లయితే సంబంధిత బూత్ స్థాయి అధికారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.వివరాల సేకరణ,ఫారాల పూరింపు,జాబితా పరిశీలన,ఇతర అంశాలపై బూత్ స్థాయి అధికారులు,రాజకీయ పార్టీలచే నియమింపబడిన బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ,పూరింపు,2002 ఓటర్ల జాబితాలో వివరాల పరిశీలన,చిరునామా మారినట్లయితే వివరాల నవీకరణ,ఎన్యుమరేషన్ ఫారంలో సవరణ ప్రక్రియలు సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.అక్టోబర్1,2026 నాటికి18 సంవత్సరాల వయసు వచ్చే ఓటర్లు ఇంటింటి గణన కార్యక్రమంలో ఫారం 6,డిక్లరేషన్ ఫారం పొంది దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారం పూరించడంలో ఓటర్ల వివరాలు వెతకడంలో ఓటర్లు టోల్ ఫ్రీ ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ 1950,ఆన్లైన్ లో వెబ్ సైట్ లో,ఈసిఐఎన్ఈటి యాప్ లో సంప్రదించవచ్చని తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సజావుగా సాగేలా,స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని తెలిపారు.అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈవీఎం గోదాము వద్ద నిరంతర భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని,ఈవీఎం రక్షణ దిశగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన గొల్లపల్లి సర్పంచ్ రామారెడ్డి



రామారెడ్డి మండలం గొల్లపల్లి సర్పంచ్ కిషన్ యాదవ్ గురువారం రోజున స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ను మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులు ను గురించి వివరించి చెప్పారు , గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు, అందుకుగాను ఎమ్మెల్యే మదన్మోహన్ సానుకూలంగా స్పందించారని గ్రామ సర్పంచ్ తెలిపారు, ఉప సర్పంచ్ మర్రి మధు తదితరులు ఉన్నారు.

